విశాల భారతి
తెలుగు దినపత్రిక
13-05-2026
www.vishalabharati.com
epaper.vishalabharati.com
బుధవారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 129

## తెలంగాణకు 16 టీఎంసీల
# నీరు విడుదల

- తెలంగాణకు 16, ఏపీకి 10 టీఎంసీల కేటాయింపు
- తెలంగాణకు 5 టీఎంసీల నీటి విడుదలకు అనుమతి
- ఈ నిర్ణయం ఆగస్టు 15 వరకు అమల్లో ఉంటుంది
- ఏపీ ఇప్పటికే ఎక్కువ నీరు వాడిందని తెలంగాణ అభ్యంతరం
- మిగిలిన అంశాలపై ఈ నెల 14న మరోసారి సమావేశం

03




రెండు రాష్ట్రాల అవసరాల కోసం నీటి విడుదలకు గ్రీన్ సిగ్నల్

## మెడికల్ నీట్
# పరీక్ష రద్దు




- అక్రమాల కారణంగా మే 3న జరిగిన నీట్ రద్దు
- 140 ప్రశ్నలు ముందే లీక్ అయినట్లు గుర్తింపు
- కేసును సీబీఐకి అప్పగించిన కేంద్ర ప్రభుత్వం
- 13 మంది అరెస్ట్, కేరళ ఎంబీబీఎస్ విద్యార్థి సూత్రధారి
- రూ. 5 లక్షల వరకు ప్రశ్నపత్రాల విక్రయం
- త్వరలో కొత్త తేదీలను ప్రకటించనున్న ఎన్‌టీఏ

03

## క్వశ్చన్ పేపర్ లీకేజీ కేంద్రం చేతగానితనమే



- నీట్ రద్దు కేంద్ర అసమర్థతకు పరాకాష్ట
- గత అనుభవాల నుండి కేంద్రం పాఠాలు నేర్చుకోలేదు
- 23 లక్షల మంది భవిష్యత్తును అగమ్యగోచరం చేశారు
- అధికారుల నిర్లక్ష్యం వల్లే లీక్ మాఫియా రెచ్చిపోయింది
- బాధ్యులపై ఉక్కుపాదం మోపి, సిబిఐ విచారణ జరపాలి
- సమయం వృథా కాకుండా పకడ్బందీగా రీ-ఎగ్జామ్ పెట్టాలి

03

## దశాబ్దాల కల
# సాకారం..!

- ఇబ్రహీంపట్నంలో అక్షరకోవెలకు శ్రీకారం
- నేడు నూతన డిగ్రీ కళాశాల ఘన ప్రారంభం
- అద్దె గదుల నుంచి అత్యాధునిక విద్యాసౌధం వరకు
- విద్యార్థుల పోరాటానికి ఫలితం
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవ
- పూర్తైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం

08




## మిషన్ మోడ్‌లో ధాన్యం
# సేకరించండి

### కొనుగోళ్లు మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలి



- నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు
- ఫంక్షన్ హాళ్లు, రైతుబజార్లను గోడౌన్లుగా వాడాలి
- రైతులకు టార్పాలిన్లు, వాతావరణ సమాచారం అందించాలి
- తరుగు పేరుతో మోసం జరగకుండా రశీదులివ్వాలి
- ప్రతి సెంటర్, మిల్లు వద్ద అధికారి పర్యవేక్షణ ఉండాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మిషన్ మోడ్‌లో పనిచేయడం ద్వారా లక్ష్యాలను నిర్ణీత కాలంలోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం సేకరణ పురోగతిని ఆయన వివరంగా అడిగి తెలుసుకున్నారు. కొన్ని జిల్లాల్లో కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని కలెక్టర్లను మందలించారు. రైతుల నుంచి ధాన్యం సేకరించే విషయంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాలనలో జవాబుదారీతనం ఉండాలని,

మిగతా 2లో..

తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచిస్తూ కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ధాన్యం సేకరణలో గానీ, మొక్కజొన్న కొనుగోళ్లలో గానీ ఎటువంటి జాప్యం జరిగినా ప్రభుత్వం సహించబోదని స్పష్టం చేశారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఉద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా పలువురు మంత్రులు పాల్గొన్నారు.



## జూన్ 2నుంచి ఇందిరమ్మ
# ఇండ్ల రెండో విడత

- జూన్ 2 నుంచి అదిలాబాద్‌లో రెండో విడత పంపిణీ షురూ
- నియోజకవర్గమే యూనిట్‌గా, 8 కి.మీ లోపే ఇళ్ల నిర్మాణం
- విధివిధానాలపై మే 21న కేబినెట్ కీలక నిర్ణయం
- పాత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపునకు స్పెషల్ డ్రైవ్
- ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ రిజిస్ట్రేషన్లపై వేటు
- రాజకీయం లేకుండా పేదరికమే అర్హతగా ఎంపిక

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జూన్ 2వ తేదీన ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత పంపిణీ కార్యక్రమాన్ని ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.

మిగతా 2లో..

# నా కొడుకు నిప్పు..!



- కొడుకుకు సమయం ఇవ్వలేకపోయానని ఆవేదన
- తన కుమారుడిని క్రిమినల్‌గా చూపే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- కొడుకును సమర్థించను, కోర్టు తీర్పునకు కట్టుబడి ఉంటాను
- తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టను
- ఈ కుట్రలతోనే అవినీతి వ్యవస్థను బద్దలు కొడతాను
- చివరి శ్వాస వరకు హిందూ ధర్మం కోసం పోరాడుతాను

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కేంద్రమంత్రి బండి సంజయ్ తనయుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు వ్యవహారం ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపుతోంది. ఒక మైనర్ బాలికపై వేధింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలతో హైదరాబాద్‌లోని పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన నేపథ్యంలో రాజకీయంగా పెను దుమారం చెలరేగింది. ఈ పరిణామాలపై కరీంనగర్‌లో జరిగిన హిందూ ఏక్తా యాత్ర వేదికగా కేంద్రమంత్రి బండి సంజయ్ భావోద్వేగంతో స్పందించారు. తన రాజకీయ ప్రస్థానం గల్లీ స్థాయి నుండి మొదలైందని

మిగతా 3లో..

## పప్పులో కాలేసిన మంత్రి పొన్నం

- పోక్సో కేసులో పెళ్లి లేదా పంచాయితీ మాటలపై దుమారం
- పొన్నం మాటలతో ప్రభుత్వానికి సంబంధం లేదని పీసీసీ వెల్లడి
- బాధితురాలికి న్యాయం చేయడమే తన ఉద్దేశమని స్పష్టీకరణ
- బాధితురాలు బీసీ బిడ్డ కాబట్టే అలా మాట్లాడానని వివరణ
- కక్షసాధింపు లేదు, చట్టం తన పని తాను చేస్తుందని వెల్లడి
- కొడుకును వెనకేసుకురాకుండా బాధితురాలికి న్యాయం చేయాలి





**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ ఉదంతం చుట్టూ అల్లుకున్న పరిణామాలు అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారితీశాయి. ముఖ్యంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ అంశంపై స్పందిస్తూ చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఒక తీవ్రమైన నేరం విషయంలో అనుచిత రీతిలో మాట్లాడారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీనితో ఈ వివాదం రాజకీయ రంగు పులుముకోవడమే కాకుండా సామాజిక కోణంలో కూడా చర్చకు దారితీసింది. పౌర సమాజం నుండి వస్తున్న నిరసనలతో ప్రభుత్వం ఆత్మరక్షణలో పడింది. మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ కేసు ప్రస్తావన వచ్చినప్పుడు ఆయన కుల కోణంలో స్పందించడం వివాదానికి మూలమైంది. బాధితురాలు సైతం నిందితుడి సామాజిక వర్గానికి చెందిన బాలికేనని ఆయన పేర్కొన్నారు.

మిగతా 2లో..

## జూబ్లీహిల్స్ రేప్ కేసులో బీఆర్ఎస్ ఏం చేసింది?

- పార్టీ పగ్గాలు కేసీఆర్ మళ్లీ చేపట్టాలి
- జూబ్లీహిల్స్ ఘటనను మర్చిపోయారా?
- బండి సంజయ్ కొడుకు కేసులో రాద్ధాంతం తగదు
- కేటీఆర్ తీరు పార్టీకే ప్రమాదం
- నాడు పోలీసులను వాడుకుంది మీరు కాదా
- అధికారం పోయాక విలువలు గుర్తొచ్చాయా

02



## పదో తరగతిలో ఫెయిల్ అయ్యామని బాధపడొద్దు

**సప్లిమెంటరీలో తిరిగి పరీక్ష రాసి పాస్ కావాలి.. ఫెయిల్యూర్ నుంచి సక్సెస్ మొదలవుతుంది**



**పాల్వంచ విశాలభారతి:** పదవ తరగతి పరీక్షల్లో ఫెలయ్యామని బాధ విద్యార్థులు బాద పడవద్దని, ఫెయిల్యూవర్ నుంచే సక్సెస్ సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి అన్నారు విద్యా వారోత్సవాల్లో భాగంగా పాల్వంచలోని బొల్లూరుగూడెం ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని (రెమెడియల్ క్యాంప్) మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....పాల్వంచ పట్టణ, మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 109 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలో ఫెయిల్ అయ్యారని వారికోసం ప్రభుత్వం 12వ తేదీ నుంచి జూన్ మూడో తేదీ వరకు (రెమెడియల్ క్యాంపు) ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు జరిగిందని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయా సబ్జెక్టులో ఫెయిల్ అయిన విద్యార్థులు క్రమం తప్పకుండా శిక్షణ తరగతులకు హాజరై ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని తిరిగి మళ్ళీ పరీక్షలు రాసి పాసై రెగ్యులర్ విద్యార్థులు మాదిరిగా తిరిగి ఉన్నత చదువులు చదువుకునేందుకు చక్కటి అవకాశం ఏర్పడిందని దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫెయిల్ అయ్యామని బాధ పడుతూ ఇంట్లోనే కూర్చొనకుండా ఇప్పుడు వచ్చిన ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు అంతా కూడా పేద తరగతి కి చెందినవారు అయినందువల్ల మీ తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలను అడియాశలు చేయకుండా ఉన్నత శిఖరాలకు ఎదిగేలా ఫెయిల్యూవర్ నుంచే సక్సెస్ వైపుగా ముందుకు నడిచి తమ బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఏ. శ్రీరామ్మూర్తి నోడల్ అధికారి బి. ప్రకాశరావు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు సునందిని, కుమారి, మంగమ్మ, పద్మలత,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మజ్జిగ పంపిణీ

**మణుగూరు, విశాల భారతి :** హనుమాన్ జయంతి సందర్భంగా దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పీవీ కాలనీ క్రాస్ రోడ్డు వద్ద ఆంజనేయస్వామి ఆలయం లో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .మంగళవారం భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి దర్శనం చేసుకున్న భక్తులకు శివ కామేశ్వరి గ్రూప్ డైరెక్టర్ దోసపాటి నాగేశ్వరరావు, సిబ్బంది సత్యనారాయణ, నాగరాజు, షఫీ లతో కలిసి భక్తులకు ఉచిత మజ్జిగ అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంక శ్రీనివాస్ , వాసవి క్లబ్ ప్రతినిధులు చిట్టూరు శేషు బాబు , శ్యామ్, గౌరీ శంకర్, ఆలయ కమిటీ సభ్యులు ఊటుకూరు సత్యనారాయణ, నాని, భక్తులు పాల్గొన్నారు.

# పప్పులో కాలేసిన మంత్రి పొన్నం

**మొదటిపేజీ తరువాయి**

ఈ క్రమంలోనే సామాజిక వర్గ పెద్దలు కలిసి కూర్చుని సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించడం చర్చనీయాంశమైంది. పెళ్లి చేస్తారో లేదా పంచాయితీ ద్వారా తేల్చుకుంటారో అది వారి ఇష్టమని ఆయన వ్యాఖ్యానించారు. పోక్సో చట్టం కింద నమోదైన కేసులో రాజీ ప్రసక్తే ఉండదని చట్టం చెబుతుంటే.. ఒక మంత్రి ఇలాంటి సలహాలు ఇవ్వడంపై మహిళా సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించే వ్యక్తులు రాజ్యాంగ విలువల కంటే కుల పంచాయితీలకు ప్రాధాన్యత ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఈ వివాదం ముదురుతుండటంతో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అప్రమత్తమైంది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ వ్యవహారంపై స్పందిస్తూ పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమైనవని స్పష్టం చేశారు. వాటికి ప్రభుత్వానికి కానీ లేదా పార్టీకి కానీ ఎటువంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. దీనితో మంత్రి ఒంటరి అయ్యారనే ప్రచారం మొదలైంది. ప్రభుత్వం వైఖరిని స్పష్టం చేస్తూ చట్టం ఎవరికీ చుట్టం కాదని.. బాధితురాలికి న్యాయం జరగడమే తమ ప్రథమ ప్రాధాన్యమని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తన వైఖరిని సమర్థించుకుంటూ మరోసారి వివరణ ఇవ్వవలసి వచ్చింది. తాజా వివరణలో మంత్రి పొన్నం తన మాటలను కొందరు కావాలనే వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. తన మనసులో బాధితురాలికి న్యాయం జరగాలనే ఆకాంక్ష తప్ప మరొకటి లేదని వెల్లడించారు. బాధితురాలు వెనుకబడిన తరగతులకు చెందిన బిడ్డ కాబట్టి ఆమె భవిష్యత్తును ఆత్మగౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని మాట్లాడానని సమర్థించుకున్నారు. తన మాటల వెనుక ఉన్న ఆవేదనను అర్థం చేసుకోకుండా కేవలం వివాదం చేయడమే లక్ష్యంగా విపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ పరిస్థితిలోనూ నిందితులను వెనకేసుకొచ్చే ప్రసక్తే లేదని.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని





స్పష్టం చేశారు. బాధితురాలి పక్షాన నిలబడటమే ప్రభుత్వ విధానమని పునరుద్ఘాటించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని సమర్థించడం మానుకోవాలని పొన్నం హితవు పలికారు. రాజకీయ పలుకుబడి ఉపయోగించి కేసును నీరుగార్చే ప్రయత్నం చేయవద్దని సూచించారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే శిక్ష అనుభవించాల్సిందేనని తేల్చి చెప్పారు. బాధితురాలికి న్యాయం చేసే విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని.. ఆమె తరపున ప్రభుత్వం పోరాడుతుందని భరోసా ఇచ్చారు. ఈ కేసులో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని.. ఎవరి ఒత్తిళ్లకు లొంగబోరని స్పష్టం చేశారు. ఒక తండ్రిగా తన కుమారుడిని వెనకేసుకురావడం కంటే బాధితురాలికి న్యాయం జరిగేలా చూడటం సంజయ్ బాధ్యత అని గుర్తు చేశారు. రాజకీయ వివాదాలకు అతీతంగా ఈ కేసులో బాధితురాలికి భద్రత కల్పించడం అత్యవసరమని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. పోక్సో చట్టం ప్రకారం బాధితుల వివరాలు గోప్యంగా ఉంచాలి. కానీ ఇక్కడ రాజకీయ ప్రయోజనాల కోసం కుల గోత్రాలను చర్చించడం శోచనీయమని వారంటున్నారు. చట్టపరమైన ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకుండా త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 17 ఏళ్ల బాలికపై జరిగిన ఈ దారుణాన్ని ఖండించకుండా కుల పెద్దల పంచాయితీలకు ప్రాధాన్యత ఇవ్వడం సరైన పద్ధతి కాదని ఆరోపిస్తున్నారు. నిందితుడు ఎంతటి బలవంతుడైనా సరే న్యాయం గెలవాలని ప్రజలు కోరుకుంటున్నారు. తెలంగాణ పోలీసులు ఈ కేసులో ఇప్పటికే ప్రాథమిక ఆధారాలు సేకరించినట్లు సమాచారం. నగర శివార్లలోని ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ ఘటనపై సాంకేతిక సాక్ష్యాలను కూడా పరిశీలిస్తున్నారు. బాధితురాలి వాంగ్మూలాన్ని మెజిస్ట్రేట్ ముందు నమోదు చేసే ప్రక్రియ కూడా పూర్తయింది. నిందితుడిపై పోక్సో చట్టంలోని 11, 12 సెక్షన్లతో పాటు భారతీయ న్యాయ సంహిత లోని ఇతర కఠినమైన నిబంధనల కింద కేసులు నమోదు చేశారు. ఈ పరిణామాలు బండి భగీరథ్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. రాజకీయ ప్రాబల్యం ఉన్న కుటుంబం కావడంతో పోలీసులు అత్యంత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తన వ్యాఖ్యల ద్వారా వివాదాన్ని ముగించాలని చూస్తున్నప్పటికీ విపక్షాలు మాత్రం ఆయన రాజీనామాకు డిమాండ్ చేస్తున్నాయి. పంచాయితీలు చేయాలని చెప్పే వ్యక్తి మంత్రి పదవిలో ఉండటానికి అనర్హుడని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. మహిళా భద్రత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ శ్రేణులు మాత్రం మంత్రి ఉద్దేశం మంచిదేనని.. కేవలం భాషా ప్రయోగంలో పొరపాటు జరిగి ఉండవచ్చని వాదిస్తున్నాయి. ఈ విమర్శల ప్రతి విమర్శల మధ్య అసలు బాధితురాలికి న్యాయం ఎప్పుడు జరుగుతుందనేదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఈ మొత్తం వ్యవహారంలో 18 ఏళ్ల లోపు బాలబాలికల రక్షణ కోసం ఉన్న చట్టాల ప్రాముఖ్యత మరోసారి చర్చకు వచ్చింది. చట్టం ముందు అందరూ సమానమే అని నిరూపించాల్సిన బాధ్యత హోం శాఖపై ఉంది. రాజకీయ ఒత్తిళ్లు విచారణను ప్రభావితం చేయకుండా చూడాలి. సమాజంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితులకు కఠిన శిక్షలు పడటం ఒక్కటే మార్గం. బాధితురాలికి తగిన పరిహారం అందజేయడంతో పాటు ఆమెకు మానసిక స్థైర్యాన్ని ఇచ్చే చర్యలు ప్రభుత్వం చేపట్టాలి. న్యాయస్థానాలు కూడా ఈ కేసును త్వరితగతిన విచారించి తీర్పు వెలువరించాలని పౌర సమాజం ఆశిస్తోంది. మంత్రి పొన్నం ప్రభాకర్ వివరణ ద్వారా ఈ వివాదం కొంత సర్దుమణిగే అవకాశం ఉన్నా.. రాజకీయ వర్గాల్లో దీని ప్రభావం ఇంకా కొనసాగుతోంది. బాధితురాలికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని వివిధ సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వ వర్గాలు కూడా ఈ కేసు విషయంలో పారదర్శకంగా వ్యవహరిస్తామని చెబుతున్నాయి. భవిష్యత్తులో రాజకీయ నాయకులు ఇలాంటి సున్నితమైన అంశాలపై మాట్లాడేటప్పుడు ఆచితూచి వ్యవహరించడం శ్రేయస్కరం. చట్టబద్ధమైన పాలనలో పంచాయితీలకు తావులేదని గుర్తించాలి. బాధితురాలి ఆవేదనను అర్థం చేసుకుని ఆమెకు పూర్తి స్థాయిలో న్యాయం అందించడమే నాగరిక సమాజం చేయాల్సిన పని.

# మిషన్ మోడ్‌లో ధాన్యం సేకరించండి

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయాలని కలెక్టర్లకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. రవాణా సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి కూడా వెనకాడవద్దని స్పష్టం చేశారు. ధాన్యం తరలింపునకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా రవాణా శాఖ కమిషనర్ ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని కోరారు. గన్నీ బ్యాగులు, హమాలీల కొరత వంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్లకు తరలించడం ద్వారా కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీని తగ్గించాలని పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రవాణా వ్యవస్థను సమన్వయం చేసుకోవాలని తెలిపారు. గోడౌన్ల కొరత ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న రైతుబజార్లు, ఫంక్షన్ హాళ్లను ధాన్యం నిల్వ చేయడానికి ఉపయోగించుకోవాలని కలెక్టర్లకు తెలిపారు. వీటిని తాత్కాలిక గోడౌన్లుగా మార్చి ధాన్యాన్ని వర్షాల నుండి రక్షించాలని పేర్కొన్నారు. వెసులుబాటును బట్టి అక్కడి నుండి క్రమంగా ప్రధాన గోడౌన్లకు తరలించేలా ప్రణాళికలు ఉండాలన్నారు. మొక్కజొన్న సాగు ఎక్కువగా ఉన్న జిల్లాల్లో కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. కొనుగోళ్ల పురోగతిపై ప్రతిరోజూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదికలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. నిల్వ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ధాన్యం నష్టపోకుండా చూడాలని ఆదేశించారు. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించాలని ముఖ్యమంత్రి అధికారులను కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద తగినన్ని టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. వాతావరణ మార్పులను రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. రైతులను అప్రమత్తం చేసేందుకు ఒక శాస్త్రీయమైన ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. వర్షం సూచనలు ఉన్నప్పుడు ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పంట నష్టం జరగకుండా చూడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఐకేపీ సెంటర్ వద్ద ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తలెత్తే స్థానిక సమస్యలను వీరు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి రైస్ మిల్లు వద్ద కూడా ఒక అధికారి పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ధాన్యం లోడింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే రైతులకు రశీదులు అందజేయాలని ఆదేశించారు. ఇలా చేయడం వల్ల తాలు, తరుగు పేరుతో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని అభిప్రాయపడ్డారు. రైతులను మోసం చేసే ఏ ప్రయత్నాన్ని అయినా ఉక్కుపాదంతో అణచివేయాలని అధికారులకు సూచించారు. పారదర్శకతతో కూడిన కొనుగోలు ప్రక్రియ రైతుల్లో నమ్మకాన్ని కలిగిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రవాణా ఇబ్బందులను అధిగమించడానికి స్థానిక వనరులను వినియోగించుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. లారీల కొరత ఉన్న చోట్ల దగ్గరలో ఉన్న ట్రాక్టర్లు, ఇతర చిన్న వాహనాలను వాడాలని కలెక్టర్లకు తెలిపారు. దీనివల్ల ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రవాణా విషయంలో స్థానిక అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే అధికారం కలెక్టర్లకు ఉంటుందని చెప్పారు. ధాన్యం తరలింపులో జాప్యం జరగకుండా చూడటం అత్యంత ముఖ్యమని ఉద్ఘాటించారు. రవాణా ఖర్చుల విషయంలో నిబంధనలకు అనుగుణంగా చెల్లింపులు జరపాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సకాలంలో రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా వారి శ్రమకు ఫలితం దక్కుతుందని అన్నారు. ఈ కీలక వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు కూడా సమీక్షలో పాల్గొని తమ శాఖల పరిధిలోని అంశాలపై సూచనలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వివిధ జిల్లాల పరిస్థితులను ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. ఉన్నతాధికారులు ధాన్యం సేకరణలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అందరూ సమన్వయంతో పనిచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాల్లో ధాన్యం సేకరణ లక్ష్యాల సాధనలో కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి కోరారు.



# జూన్ 2నుంచి ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత

**మొదటిపేజీ తరువాయి**

ఈ ప్రతిష్టాత్మక పథకానికి సంబంధించిన పూర్తి స్థాయి విధివిధానాలను ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న కేబినెట్ సమావేశంలో ఖరారు చేయనున్నారు. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ప్రతి పేదవాడికి ఆశ్రయం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాల్లో దార్శనికత లోపించిందని ఆయన అభిప్రాయపడ్డారు. నగరానికి దాదాపు 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఇళ్లను నిర్మించడం వల్ల లబ్ధిదారులు అక్కడికి వెళ్లి నివసించడానికి సుముఖత చూపడం లేదని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయనే ఆందోళనతో పేదలు ఆ ఇళ్ల వైపు చూడటం లేదని మంత్రి వివరించారు. రాబోయే రోజుల్లో ఇటువంటి పొరపాట్లు పునరావృతం కాకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సుమారు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని నిర్ణయించారు. దీని కోసం నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. మురికివాడలు, భూదాన్ భూములు, గతంలో నిర్మించిన శిథిలావస్థలోని ఇళ్ల స్థలాలను పునరుద్ధరణ కోసం ప్రతిపాదించాలని మంత్రి సూచించారు. లబ్ధిదారులు తమ రోజువారీ జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా స్థానికతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనుంది. వివిధ దశల్లో ఉన్న ఇళ్లను ఈ నెలాఖరునాటికి పూర్తి చేసి లబ్ధిదారులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఎంపికైన వారు ఆయా కాలనీలకు సమీపంలో నివసించే వారై ఉండాలని నిబంధన విధించారు. లబ్ధిదారులు కాలనీల్లో చేరిన తర్వాత అక్కడ తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలకు ఎటువంటి కొరత లేకుండా



చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ భూముల రక్షణ విషయంలో మంత్రి పొంగులేటి కఠిన వైఖరిని ప్రదర్శించారు. అంగుళం భూమి కూడా అన్యాక్రాంతం కాకుండా జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోని యుఎల్ సి భూముల రిజిస్ట్రేషన్ అంశంపై చర్చ వచ్చినప్పుడు అక్రమాలకు పాల్పడిన సబ్ రిజిస్ట్రార్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాత పథకాల కింద నిర్మించిన కాలనీలను సందర్శించి వాటి స్థితిగతులను నివేదించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సొంత భవనాలు లేని రెవెన్యూ కార్యాలయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఆర్డీవో, తహశీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలను నిర్మించేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించి పూర్తి స్థాయి ప్రతిపాదనలు పంపాలని జిల్లాల కలెక్టర్లను కోరారు. రెవెన్యూ, అటవీ శాఖల మధ్య ఉన్న సరిహద్దు వివాదాల కారణంగా అనేక పనులు నిలిచిపోతున్నాయని వాటిని పరిష్కరించేందుకు రెండు శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని హితవు పలికారు. రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎలాంటి రాజకీయ జోక్యానికి తావు లేదని స్పష్టం చేశారు. కేవలం పేదరికమే ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శక పద్ధతిలో ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణ అవసరాలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్లను కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలలో ఇందిరమ్మ ఇళ్లు అత్యంత కీలకమైనవని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ సమావేశంలో పాల్గొని ప్రభుత్వ పనితీరును అభినందించారు. అసెంబ్లీలో చర్చించిన అంశాలకు అనుగుణంగా ఇలాంటి సమీక్షలు నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు ప్రతి వారం ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని సమీక్షించాలని కోరారు. క్షేత్రస్థాయిలో పేదలకు మేలు కలిగేలా యంత్రాంగం నిరంతరం శ్రమించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులను ఈ ప్రక్రియలో భాగస్వాములను చేయడం వల్ల పారదర్శకత పెరుగుతుందని స్పీకర్ అభిప్రాయపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు లేని అర్హులైన నిరుపేదలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. సొంత స్థలం ఉన్న వారికి నిర్మాణ ఖర్చుల కోసం ఈ నిధులు అందజేస్తారు. స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వమే స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణానికి సహకరిస్తుంది. మొదటి విడతలో ఇప్పటికే వేల సంఖ్యలో దరఖాస్తులను పరిశీలించి ఆమోదించారు. రెండో విడత ప్రారంభంతో మరింత మంది పేదలకు గూడు లభిస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని కల్పించడమే ఈ పథక లక్ష్యమని మంత్రులు పేర్కొన్నారు. జూన్ 2వ తేదీన ప్రారంభం కానున్న ఈ విడతలో పంపిణీ ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది. ప్రతి నియోజకవర్గంలో పేదల అవసరాలను గుర్తించి తగిన భూసేకరణ జరపాలని యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు అందాయి. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజల సహకారం కూడా అవసరమని మంత్రులు కోరారు.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

# జూబ్లిహిల్స్ రేప్ కేసులో బీఆర్ఎస్ ఏం చేసింది?

తెలంగాణ రాజకీయ యవనికపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంధించిన విమర్శనాస్త్రాలు ఇప్పుడు పెను సంచలనానికి దారితీశాయి. ప్రధానంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లక్ష్యంగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు వేదికయ్యాయి. గులాబీ దళపతి కేసీఆర్ మళ్లీ పార్టీ పగ్గాలను ప్రత్యక్షంగా చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైందని ఒవైసీ అభిప్రాయపడ్డారు. కేసీఆర్ వారసులుగా చలామణి అవుతున్న నేతలకు గతం మర్చిపోయే గుణం అధికంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. గత పదేళ్ల కాలంలో అధికారంలో ఉన్నప్పుడు జరిగిన ఘటనలను విస్మరించి ప్రస్తుతం నీతులు బోధించడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు సంకేతాలని విశ్లేషకులు భావిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ ప్రాంతంలో జరిగిన మైనర్ బాలికపై అఘాయిత్యం ఉదంతాన్ని ఒవైసీ ఈ సందర్భంగా ప్రధానంగా ప్రస్తావించారు. ఆనాడు ప్రభుత్వ బోర్డు చైర్మన్ కుమారుడే నిందితుడిగా ఉన్నాడని ఆరోపణలు వచ్చినా.. పాలకులు ఎందుకు మౌనం వహించారని నిలదీశారు. అప్పట్లో జరిగిన దారుణాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేసిన నేతలు.. ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడటం ద్వంద్వ నీతికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఆ కేసు విచారణ సమయంలో అధికార యంత్రాంగం వ్యవహరించిన తీరును ఒక్కసారి గుర్తు తెచ్చుకోవాలని డిమాండ్ చేశారు. ఆనాటి పాలకుల వైఫల్యాలను ఎత్తిచూపుతూనే ప్రస్తుత విమర్శల్లో పస లేదని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదైన తాజా కేసు విషయంలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న రాద్ధాంతాన్ని ఒవైసీ తీవ్రంగా తప్పుబట్టారు. ఇప్పుడు ఉద్యమాలు చేస్తున్న వారు తమ హయాంలో అకృత్యాలు జరిగినప్పుడు ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడటం సరికాదని హితవు పలికారు. పాత సంఘటనలను సాకుగా చూపిస్తూనే ప్రస్తుత పరిస్థితులపై గళం విప్పడం కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని విమర్శించారు. గతంలో జరిగిన పొరపాట్లను సమీక్షించుకోకుండా ఇతరులను వేలెత్తి చూపడం ఆత్మవంచన అవుతుందని పేర్కొన్నారు. ఈ విమర్శలు గులాబీ శ్రేణులను ఆత్మరక్షణలో పడేశాయి. ఒక ఆలయ పరిసర ప్రాంతంలో గతంలో చోటుచేసుకున్న ఘటనను ఒవైసీ తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ నేతలకు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఆ సమయంలో తీసుకున్న నిర్ణయాలు.. వ్యవస్థలను ప్రభావితం చేసిన తీరు ప్రజలకు ఇంకా గుర్తుందని గుర్తు



చేశారు. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు.. శత్రువులు ఉండరని చెబుతూనే.. అప్పటి అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రత్యర్థులను అణచివేసిన వైనాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు తమపై లేని ప్రేమను ఒలకబోస్తున్నట్లు నటిస్తున్నారని ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోయిన తర్వాతే విలువల గురించి మాట్లాడటం నేతలకు అలవాటుగా మారిందని ఘాటుగా వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహించి మాట్లాడాలని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను ఒవైసీ తనదైన శైలిలో విశ్లేషించారు. వాస్తవాలను కప్పిపుచ్చి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం చేసే విమర్శలు పార్టీకి మొదటి సెట్ బ్యాక్ అవుతాయని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై పోరాడాల్సింది పోయి.. వ్యక్తిగత దూషణలకు దిగడం రాజకీయ పరిణతి కాదని పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు.. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని జనం మర్చిపోలేదని స్పష్టం చేశారు. కేసీఆర్ వారసుల తీరు పార్టీ మనుగడకే ప్రమాదకరంగా మారుతోందని పరోక్షంగా సూచించారు. ఈ పరిణామాలు పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఒవైసీ వ్యాఖ్యలతో జూబ్లీహిల్స్ అఘాయిత్యం కేసు మరోసారి వెలుగులోకి వచ్చింది. ఆనాటి ఘటన ఆధారంగానే ఒక సినిమా కూడా రూపొందడం గమనార్హం. ఒక మైనర్ బాలికపై జరిగిన దాడిలో అధికార పార్టీ నేతల ప్రమేయం ఉందనే వార్తలు అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. అప్పుడు జరిగిన పోరాటాలను.. బాధితులకు న్యాయం చేయడంలో పాలకులు విఫలమైన తీరును ఒవైసీ సోదాహరణంగా వివరించారు. ఈ పాత కేసును తవ్వడం ద్వారా బీఆర్ఎస్ నేతల అసలు రంగును బయటపెట్టే ప్రయత్నం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం నేరస్థులను వెనకేసుకొచ్చిన చరిత్ర మీది కాదా అని సూటిగా ప్రశ్నించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు తమ గతాన్ని పరిశీలించుకోవాలని బీఆర్ఎస్ నేతలకు ఒవైసీ గట్టిగా చెప్పారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు రాజ్యాంగబద్ధమైన సంస్థలను ఏ విధంగా వాడుకున్నారో అందరికీ తెలుసన్నారు. అప్పట్లో పోలీసు వ్యవస్థను సొంత అవసరాల కోసం వినియోగించుకున్న వారు.. ఇప్పుడు చట్టం తన పని తాను చేసుకుపోతుంటే గగ్గోలు పెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ముఖ్యంగా మైనర్ల కేసుల్లో రాజకీయ జోక్యం ఎంతటి ప్రమాదకరమో ఆనాటి ఘటనలే సాక్ష్యమని తెలిపారు. ఒక తప్పును కప్పిపుచ్చడానికి వంద తప్పులు చేసిన వారే నేడు నీతిమంతులుగా నటిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ గడ్డపై మతసామరస్యాన్ని కాపాడుతూనే రాజకీయం చేయాలని ఒవైసీ ఆకాంక్షించారు. అయితే కొన్ని పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వర్గాల మధ్య చిచ్చు పెడుతున్నాయని ఆరోపించారు. మైనర్లపై జరుగుతున్న దాడులను రాజకీయం చేయడం కంటే బాధితులకు న్యాయం జరగడమే ముఖ్యమని అభిప్రాయపడ్డారు. చట్టం ముందు అందరూ సమానమే అన్న సూత్రాన్ని గుర్తు చేశారు. బండి సంజయ్ కుమారుడి విషయంలోనైనా.. గతంలో జరిగిన ఘటనల విషయంలోనైనా నిష్పక్షపాత విచారణ జరగాలని కోరారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పోలీసులు వ్యవహరించాలని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంపై ఒవైసీ చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ లో అంతర్గత కలహాలను రేపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కేటీఆర్ ప్రాధాన్యత పెరిగిన తర్వాతే పార్టీలో గందరగోళం మొదలైందని ఒవైసీ వ్యాఖ్యానించడం విశేషం. పాత తరం నేతలకు.. కొత్త తరం నేతలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఆయన ఎత్తిచూపారు. జ్ఞాపకశక్తి తక్కువగా ఉండటం వల్లనే పాత పాపాలను మర్చిపోయి మాట్లాడుతున్నారని చురకలు అంటించారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న రాజకీయ ఆంతర్యం ఏమిటనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది. మిత్రపక్షంగా ఉన్న ఎంఐఎం ఇలాంటి ఘాటు విమర్శలు చేయడం వెనుక వ్యూహాత్మక మార్పులు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి అసదుద్దీన్ ఒవైసీ చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. బీఆర్ఎస్ నేతలు దీనిపై ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. పాత కేసుల ప్రస్తావన రావడం వల్ల ఆనాటి బాధిత కుటుంబాలకు మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం వ్యవస్థలను వాడుకోవడం మానుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ వివాదం రాబోయే రోజుల్లో మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉంది. ప్రజాస్వామ్యంలో విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలని.. గతాన్ని విస్మరించి చేసే ప్రసంగాలు చెల్లుబాటు కావని ఒవైసీ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు ఏ దిశగా సాగుతాయో వేచి చూడాలి.

# తెలంగాణకు 16 టీఎంసీల నీరు విడుదల




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలుగు రాష్ట్రాల సాగు తాగునీటి అవసరాల నేపథ్యంలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. నాగార్జున సాగర్, శ్రీశైలం జలాశయాల నుంచి నీటిని విడుదల చేసేందుకు త్రిసభ్య కమిటీ ఆమోదం తెలిపింది. మంగళవారం హైదరాబాద్‌లోని జలసౌధ వేదికగా జరిగిన ఈ భేటీలో ఉమ్మడి ప్రాజెక్టుల నీటి వాటాలపై సుదీర్ఘంగా చర్చించారు. వర్షాకాలం ప్రారంభమైనా ఆశించిన స్థాయిలో వరద రాకపోవడంతో అందుబాటులో ఉన్న నిల్వలను పొదుపుగా వాడుకోవాలని నిర్ణయించారు. ఉభయ రాష్ట్రాల ఇంజినీర్ ఇన్ చీఫ్‌లతో బోర్డు సభ్య కార్యదర్శి చర్చలు జరిపి నీటి కేటాయింపులను ఖరారు చేశారు. రెండు రాష్ట్రాల తాగునీటి ఎద్దడిని తీర్చడమే లక్ష్యంగా ఈ దఫా కేటాయింపులు జరిగాయి. నాగార్జున సాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు 10 టీఎంసీలు కేటాయించగా తెలంగాణకు 16 టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు బోర్డు అంగీకరించింది. అదేవిధంగా శ్రీశైలం ప్రాజెక్టు నుంచి తెలంగాణ అవసరాల కోసం 5 టీఎంసీల నీటిని వాడుకునేందుకు వెసులుబాటు కల్పించారు. ఈ నిర్ణయం వల్ల వేసవి ప్రభావం కొనసాగుతున్న ప్రాంతాల్లో తాగునీటి కష్టాలు తీరుతాయని అధికారులు భావిస్తున్నారు. జలాశయాల్లో డెడ్ స్టోరేజ్ కంటే తక్కువ స్థాయికి నీరు చేరకముందే ఈ చర్యలు చేపట్టడం గమనార్హం. ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి వచ్చి ఆగస్టు 15వ తేదీ వరకు కొనసాగనుంది. వర్షాలు సమృద్ధిగా కురిసి జలాశయాలకు వరద వచ్చే వరకు ఈ కేటాయింపులే ప్రామాణికంగా ఉంటాయి. ఎగువ నుంచి భారీగా ప్రవాహం వస్తే అప్పుడు మళ్లీ పరిస్థితులను సమీక్షించి కొత్తగా నిర్ణయాలు తీసుకుంటారు. ప్రస్తుతానికి మాత్రం అత్యవసర అవసరాలను దృష్టిలో ఉంచుకుని మాత్రమే ఈ నీటిని వినియోగించాల్సి ఉంటుంది. గత ఏడాది నీటి వినియోగంపై కూడా సమావేశంలో లోతైన చర్చలు జరిగాయి. లెక్కల ప్రకారం ఏ రాష్ట్రం ఎంత నీరు వాడుకుందనే అంశంపై ఇరు పక్షాలు తమ వాదనలు వినిపించాయి. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే తన కోటా కంటే ఎక్కువ నీటిని వాడుకుందని తెలంగాణ ఇంజినీర్లు బోర్డు దృష్టికి తీసుకెళ్లారు. నాగార్జున సాగర్‌లో ఏపీకి కేటాయించిన 10 టీఎంసీలు మినహాయిస్తే మిగిలిన నీరు అంతా తమకే చెందుతుందని తెలంగాణ స్పష్టం చేసింది. బేసిన్ పరిధిలోని ప్రతి చుక్క నీటిని లెక్కించాల్సిందేనని పట్టుబట్టింది. నీటి వాటాల్లో జరుగుతున్న వ్యత్యాసాల వల్ల తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని రమేశ్ బాబు వివరించారు. దీనిపై బోర్డు స్పందిస్తూ క్షేత్రస్థాయి గణాంకాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చింది. త్రిసభ్య కమిటీ సమావేశం చాలా సాఫీగా సాగిందని ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి వెల్లడించారు. తాగునీటి అవసరాల దృష్ట్యా పరస్పర అంగీకారంతోనే కేటాయింపులు జరిగాయని ఆయన పేర్కొన్నారు. శ్రీశైలం నుంచి తెలంగాణకు కేటాయించిన 5 టీఎంసీలతో పాటు సాగర్ నుంచి పొందే నీరు కూడా తెలంగాణకు మేలు చేస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కోటా కింద పొందే 10 టీఎంసీలను నిబంధనల ప్రకారమే వినియోగిస్తామని వివరించారు. ఎగువ నుంచి వరద ప్రవాహం మొదలైన తర్వాత పూర్తిస్థాయి నీటి వినియోగంపై దృష్టి పెడతామని ఆయన స్పష్టం చేశారు. బోర్డు సమావేశంలో జరిగిన చర్చల సారాంశాన్ని ఇరు రాష్ట్రాల ముఖ్య అధికారులకు నివేదించనున్నారు. ఈ నెల 14వ తేదీన కేఆర్ఎంబీ పూర్తిస్థాయి సమావేశం మరోసారి జరగనుంది. ఆ భేటీలో మిగిలిన వివాదాస్పద అంశాలతో పాటు సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై చర్చించనున్నారు. ముఖ్యంగా ఆపరేషనల్ ప్రొటోకాల్, జలవిద్యుత్ కేంద్రాల నిర్వహణపై ఈ సమావేశంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుత తాగునీటి విడుదల ఉత్తర్వులు మాత్రం ఆగస్టు మధ్య వరకు నిరాటంకంగా సాగుతాయి. రాష్ట్రాల మధ్య జల జగడాలకు తావు లేకుండా ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. హైదరాబాద్ జలసౌధలో జరిగిన ఈ సమావేశం సుమారు మూడు గంటల పాటు కొనసాగింది. బోర్డు సభ్య కార్యదర్శి సతీష్ కాంబోజ్ సమన్వయకర్తగా వ్యవహరించి రెండు రాష్ట్రాల ప్రతిపాదనలను విన్నారు. సాంకేతిక నిపుణులు ప్రాజెక్టుల వారీగా ఉన్న నీటి మట్టాలను విశ్లేషించారు. వర్షాలు ఆలస్యమైతే ఎదురయ్యే ఇబ్బందులను ముందే ఊహించి ప్రణాళికలు సిద్ధం చేశారు. జలాశయాల భద్రతను దృష్టిలో ఉంచుకుని కనీస నీటి మట్టాలను నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని బోర్డు గుర్తు చేసింది. వినియోగించే ప్రతి టీఎంసీకి లెక్కలు ఉండాలని ఆదేశించింది. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడటమే బోర్డు ప్రాధాన్యతగా కనిపిస్తోంది. శ్రీశైలం జలాశయం నుంచి నీటి విడుదలకు అనుమతి రావడం వల్ల రాయలసీమ, తెలంగాణలోని కొన్ని జిల్లాలకు ఊరట లభిస్తుంది. సాగర్ నుంచి నీటి విడుదల వల్ల కోస్తాంధ్రతో పాటు నల్గొండ, ఖమ్మం ప్రాంతాల అవసరాలు తీరుతాయి. అడపాదడపా కురుస్తున్న వానలు రైతాంగానికి ఆశలు కల్పిస్తున్నప్పటికీ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు పెరగడం కీలకం. ఈలోపు బోర్డు ఇచ్చిన కేటాయింపులు జీవనాధారంగా నిలవనున్నాయి. జలవనరుల శాఖ గణాంకాల ప్రకారం నాగార్జున సాగర్‌లో గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం కంటే ప్రస్తుతం ఉన్న నిల్వలు తక్కువగా ఉన్నాయి. అందుకే పొదుపు మంత్రం పాటిస్తూ నీటిని పంపిణీ చేయాలని నిశ్చయించారు. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీలో సమతుల్యత పాటించేందుకు కేఆర్ఎంబీ ప్రయత్నిస్తోంది. గతంలో ఎదురైన చేదు అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి ముందస్తుగా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. సాగునీటి అవసరాల కంటే ముందుగా తాగునీటికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. త్రిసభ్య కమిటీ నిర్ణయాలు అమల్లో ఏవైనా ఆటంకాలు ఎదురైతే బోర్డు జోక్యం చేసుకుంటుందని హెచ్చరించారు. కృష్ణా బోర్డు పరిధిలోని అంశాలపై స్పష్టత కోసం రానున్న బోర్డు సమావేశం కీలకం కానుంది. కేవలం తాగునీటి విడుదలకే పరిమితం కాకుండా ప్రాజెక్టుల అప్పగింత, బడ్జెట్ కేటాయింపుల పైన చర్చ సాగనుంది. 75 శాతం డిపెండబిలిటీ ఆధారంగా నీటి పంపకాలు జరగాలని తెలంగాణ గట్టిగా కోరుతోంది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పుల అమలు పైనా ఆంధ్రప్రదేశ్ తన వాదనలు సిద్ధం చేసుకుంది. తాజా కేటాయింపులు తాత్కాలికమే అయినప్పటికీ రెండు రాష్ట్రాల మధ్య సయోధ్యకు ఇవి బాటలు వేస్తాయని ఆశించవచ్చు. జల వనరుల సద్వినియోగం దిశగా రెండు రాష్ట్రాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.



**ప్రభుత్వ చెరువు కబ్జా చేసిన భూమాఫియా అనే వార్తతో అధికారులను పరుగులు తీపించిన – విశాల భారతి రామన్నపేట**

## విశాలభారతి ఎఫెక్ట్.. కదిలిన రెవెన్యూ
# ఇరిగేషన్ అధికార యంత్రాంగం

**ప్రభుత్వ చెరువు కబ్జా చేసిన భూమాఫియా**

**రామన్నపేట/ విశాలభారతి:**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇస్కిల్లా గ్రామంలో మంగళవారం రోజున విశాల భారతి పత్రికలో ప్రచురితమైన ప్రభుత్వ చెరువును కబ్జా చేసిన భూమాఫియా అనే కథనానికి స్పందిస్తూ రెవిన్యూ ఇరిగేషన్ అధికార యంత్రాంగం చెరువు ఎఫ్ టి ఎల్, లెవెల్, అక్రమంగా పూడ్చి వేసిన ప్రాంతాన్ని అధికారులు పరిశీలన చేశారు, పరిశీలించిన అధికారులు రెవిన్యూ ఇన్స్పెక్టర్ శోభ, ఇరిగేషన్ ఎ ,ఈ సుచరిత, సర్వేయర్ సోనీ, మండల జీపీఓ నరసింహా లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏ ,ఈ సుచరిత మాట్లాడుతూ ఎవరైనా సరే ప్రభుత్వ చెరువులను ఎఫ్టిఎల్ లెవెల్ ను కబ్జా చేసినట్టయితే చట్టపరమైనటువంటి కఠిన చర్యలు తీసుకుంటామని ,ఈ సందర్భంగా హెచ్చరించారు, వీరి వెంట గ్రామ రైతాంగం తదితరులు పరిశీలనలో పాల్గొన్నారు.


GENERAL news
WWW.VISHALABHARATI.COM
విశాల భారతి
ప్రభుత్వ చెరువును కబ్జా చేసిన భూమాఫియా

# నా కొడుకు నిప్పు..!



**మొదటిపేజీ తరువాయి**

గుర్తు చేసుకున్న ఆయన ప్రస్తుత పరిస్థితులు తనను ఎంతో కలిచివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత 16 ఏళ్లుగా హిందూ ధర్మ పరిరక్షణ కోసం తాను చేస్తున్న పోరాటంలో ఇదొక పరీక్షగా భావిస్తున్నట్లు ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. హిందూ సమాజంలో ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన ఈ యాత్రలో ఆయన కరీంనగర్ ప్రజల మద్దతును కొనియాడారు. జై శ్రీరామ్ నినాదం కేవలం ఒక మాట మాత్రమే కాదని అది హిందూ ధర్మానికి రక్షణ కవచమని బండి సంజయ్ ఉద్ఘాటించారు. హిందువులకు ఎక్కడ ఆపద వచ్చినా తానే ముందుండి పోరాటం చేస్తానని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేశారు. కరీంనగర్ గడ్డపై పారే ప్రతి చుక్క రక్తం తనలో ఉందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం గల్లీల్లో తిరిగిన చరిత్ర తనదని ఆయన వివరించారు. తన జీవితం మొత్తం కష్టాలు ఎదురైనప్పటికీ ఎన్నడూ భయపడి పారిపోలేదని ధీమా వ్యక్తం చేశారు. సమాజ సేవ కోసం తన సమయాన్ని అధికంగా కేటాయించడం వల్ల కుటుంబ బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యానని బండి సంజయ్ అంగీకరించారు. ముఖ్యంగా తన కుమారుడికి తగినంత సమయం ఇవ్వలేకపోయానని ఇది తండ్రిగా తాను చేసిన తప్పు అని ఆయన పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తనను క్షమించాలని కోరుతూనే తన బిడ్డను కావాలనే క్రిమినల్ గా చిత్రీకరించే ప్రయత్నాలు సాగుతున్నాయని ఆరోపించారు. రాజకీయ ప్రత్యర్థులు తనను ఎదుర్కోలేక తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఒక తండ్రిగా తన ఆవేదనను వ్యక్తపరుస్తూనే ప్రజా సేవకుడిగా తన బాధ్యతను గుర్తు చేసుకున్నారు. తన కుమారుడు తాను ఏ తప్పూ చేయలేదని చెబుతున్నాడని బండి సంజయ్ వెల్లడించారు. అయినప్పటికీ ఒక ప్రజా ప్రతినిధిగా తాను చట్టానికి అతీతుడిని కానని చట్టాన్ని న్యాయాన్ని పూర్తిగా గౌరవిస్తానని ప్రకటించారు. ఈ కేసు విషయంలో న్యాయస్థానం ఇచ్చే తీర్పుకు కట్టుబడి ఉంటానని అధికారులకు ఎటువంటి ఆటంకాలు కలిగించబోమని స్పష్టం చేశారు. ఒకవేళ తప్పు జరిగినట్లు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఎటువంటి అభ్యంతరం లేదని ఆయన బాహాటంగానే చెప్పారు. కుటుంబం కంటే ధర్మం చట్టం ముఖ్యమని భావించే వ్యక్తిగా తాను ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు. తన భార్య తన అడుగుజాడల్లో నడుస్తూ తాను లేని సమయంలో కార్యకర్తలకు అండగా నిలుస్తోందని బండి సంజయ్ ప్రశంసించారు. అయితే కొందరు కుట్రదారులు తన కుటుంబంలో చిచ్చు పెట్టారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తన ఇంటికి నిప్పు పెట్టిన వారెవరైనా సరే ఆ నిప్పుతోనే ప్రస్తుత అవినీతి వ్యవస్థను దహనం చేస్తానని శపథం చేశారు. రాజకీయాల్లో కుట్రలు చేసే గడీల పాలనను బద్దలు కొడతానని హెచ్చరించారు. తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టిన వారిని తన కార్యకర్తలను వేధించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. తప్పుడు కేసులకు తలవొంచే రకం తాను కాదని బండి సంజయ్ తేల్చి చెప్పారు. కాషాయ జెండా ధరించి ఎన్నో కష్టాలను అనుభవించానని అవమానాలు భరించానని అయినా సరే ధర్మం కోసం పోరాటాన్ని ఆపలేదని పేర్కొన్నారు. తన చివరి శ్వాస వరకు హిందూ ధర్మ ప్రచారం కోసం పనిచేస్తానని వెల్లడించారు. తనను ఎంతగా వేధిస్తే అంత బలంగా తిరిగి వస్తానని కార్యకర్తల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. రాజకీయంగా తనను అణగదొక్కాలని చూసే వారికి కాలమే సమాధానం చెబుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు పోక్సో చట్టం ప్రాముఖ్యతను గురించి ఈ సంఘటన ద్వారా ప్రజలు చర్చిస్తున్నారు. 2012 సంవత్సరంలో బాలల రక్షణ కోసం రూపొందించిన ఈ చట్టం ఎంతో కఠినమైనది. ఇందులో సెక్షన్లు 11 అలాగే 12 కింద కేసులు నమోదు కావడం నిందితుడికి ఇబ్బందికర పరిణామం. బాధితులు ఇచ్చిన 17 ఏళ్ల వయస్సు అనే లెక్కను పరిగణనలోకి తీసుకుని పోలీసులు ఈ కేసును వేగవంతం చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు తలవొగ్గకుండా విచారణ జరపాలని పలు పౌర సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పోలీసుల విచారణలో భాగంగా ఫామ్‌హౌస్‌లో జరిగినట్లు చెబుతున్న ఘటనలపై ఆధారాల సేకరణ కొనసాగుతోంది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదులోని అంశాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నిందితుడు తాను నిర్దోషినని నిరూపించుకోవాల్సిన బాధ్యత పోక్సో చట్టంలో ఉంటుంది. రాజకీయ నాయకుల పిల్లలు ఇలాంటి వివాదాల్లో చిక్కుకోవడం వల్ల సాధారణ ప్రజల్లో చట్టం అమలుపై ఆసక్తి నెలకొంది. ఈ కేసులో నిజానిజాలు నిగ్గు తేల్చడానికి పోలీసులు శాస్త్రీయ ఆధారాలను కూడా సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ రాజకీయ యుద్ధంలో సామాన్యుల భద్రత బాలల రక్షణ అనే అంశాలు చర్చకు రావాలి. ఒక పక్క కేంద్రమంత్రి తన కుటుంబంపై కుట్ర జరుగుతోందని వాదిస్తుండగా మరోపక్క బాధితులకు న్యాయం జరగాలని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుందని ప్రభుత్వం చెబుతున్నా విపక్షాలు మాత్రం విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ కేసు పర్యవసానాలు రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రజలు కూడా నిష్పక్షపాత విచారణ కోసం ఎదురుచూస్తున్నారు. హిందూ ఏక్తా యాత్ర ద్వారా బండి సంజయ్ తన సామాజిక మద్దతును చాటుకునే ప్రయత్నం చేశారు. ఆధ్యాత్మిక భావనలతో పాటు రాజకీయ ప్రత్యర్థులకు గట్టి సమాధానం ఇవ్వాలనేది ఆయన ఉద్దేశంగా కనిపిస్తోంది. కుమారుడిపై వచ్చిన ఆరోపణలను న్యాయస్థానంలో ఎదుర్కొంటామని చెబుతూనే ప్రజాక్షేత్రంలో తన పట్టును నిరూపించుకోవడానికి ఆయన సిద్ధమయ్యారు. 1000 మందికి పైగా కార్యకర్తలు హాజరైన ఈ సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. రాబోయే రోజుల్లో ఈ కేసు ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

## క్వశ్చన్ పేపర్ లీకేజీ కేంద్రం
# చేతగానితనమే

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



నీట్ పరీక్షా పత్రాల లీకేజీ ఉదంతం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. జాతీయ స్థాయి వైద్య విద్యా ప్రవేశ పరీక్షను రద్దు చేయాల్సిన దుస్థితి ఏర్పడటం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చిన ఈ ఘటన పాలకుల అసమర్థతను చాటుతోందని ఆయన మండిపడ్డారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ పరిణామంపై ఆయన ఎక్స్ వేదికగా తీవ్ర స్థాయిలో స్పందించారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల సామాన్య విద్యార్థులు బలికావడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య విద్యను అభ్యసించాలని కలలు కనే లక్షలాది మంది విద్యార్థుల ఆశలపై కేంద్రం నీళ్లు చల్లిందని కేటీఆర్ విమర్శించారు. పగలు రాత్రి కష్టపడి చదివిన అభ్యర్థుల శ్రమను గౌరవించడంలో ఎన్డీఏ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ఈ మాఫియా రెచ్చిపోయిందని ఆరోపించారు. వ్యవస్థలో వేళ్లూనుకున్న అవినీతి కారణంగా ప్రతిభావంతులకు అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షల పవిత్రతను కాపాడలేని ప్రభుత్వం అధికారంలో ఉండటం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. 2024 సంవత్సరంలో కూడా నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటన వెలుగుచూసిన విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో జరిగిన పొరపాట్ల నుంచి కేంద్రం ఎటువంటి గుణపాఠాలు నేర్చుకోలేదని ఆయన విమర్శించారు. అదే తరహా నిర్లక్ష్యం కొనసాగడం వల్లే ఇప్పుడు మళ్లీ పరీక్ష రద్దు చేసే వరకు పరిస్థితి వచ్చిందని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న సున్నితమైన అంశాల్లో ఇంతటి బాధ్యతారాహిత్యం ప్రదర్శించడం క్షమించరాని నేరమని వ్యాఖ్యానించారు. వరుసగా బయటపడుతున్న లోపాలు జాతీయ విద్యా విధానంపై నమ్మకాన్ని సడలిస్తున్నాయని తెలిపారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా సుమారు 23 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరయ్యారు. ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు పరీక్ష రాసినప్పుడు భద్రతపరంగా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అధికారుల ఉదాసీనత వల్ల పేపర్ లీక్ ముఠాలు తమ పనిని సులువుగా పూర్తి చేశాయని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం కొంతమంది స్వార్థం కోసం 23 లక్షల మంది భవిష్యత్తును పణంగా పెట్టడం అన్యాయమని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం ఎంతో ఆర్థిక భారాన్ని మోస్తున్నారని.. అటువంటి వారి నమ్మకాన్ని ప్రభుత్వం వమ్ము చేసిందని మండిపడ్డారు. పరీక్షకు ముందే వందకు పైగా ప్రశ్నలు బయటకు రావడం వ్యవస్థాగత లోపాలను ఎత్తి చూపుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. జాతీయ స్థాయి ఏజెన్సీలు ఇంతటి భారీ వైఫల్యాన్ని ఎలా మూటగట్టుకున్నాయని ఆయన ప్రశ్నించారు. ప్రశ్నపత్రాల రూపకల్పన నుంచి పంపిణీ వరకు ప్రతి స్థాయిలోనూ పారదర్శకత లోపించిందని దుయ్యబట్టారు. ఈ వ్యవహారం వెనుక ఉన్న సూత్రధారులను పట్టుకోవడంలో అలసత్వం ప్రదర్శించవద్దని కోరారు. సమాజంలో చదువుకున్న యువతకు భరోసా కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని గుర్తు చేశారు. వరుస లీకేజీలు విద్యార్థుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని కేటీఆర్ తెలిపారు. పరీక్ష కోసం సిద్ధమైన కాలం, పడిన కష్టం అంతా వృథా కావడంతో వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ మానసిక క్షోభకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపించి వాస్తవాలను వెలికితీయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా విద్యార్థుల ప్రయోజనాలే పరమావధిగా దర్యాప్తు సాగాలని ఆకాంక్షించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కుంభకోణం వెనుక ఎంతటి ప్రాభవం ఉన్న వ్యక్తులు ఉన్నా వదిలిపెట్టకూడదని కేటీఆర్ డిమాండ్ చేశారు. పేపర్ లీక్ మాఫియాతో చేతులు కలిపిన అధికారులను కూడా కఠినంగా శిక్షించాలని కోరారు. పూర్తి నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పారదర్శకమైన విచారణ ద్వారా మాత్రమే వ్యవస్థపై ప్రజలకు మళ్లీ నమ్మకం కలుగుతుందని తెలిపారు. నేరస్థులకు చట్టం పట్ల భయం కలిగేలా చర్యలు ఉండాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను వెక్కిరిస్తున్న ఈ శక్తులను ఉక్కుపాదంతో అణచివేయాలని పిలుపునిచ్చారు. పరీక్ష రద్దు కావడంతో నష్టపోయిన విద్యార్థుల కోసం సాధ్యమైనంత త్వరగా మళ్లీ పరీక్ష నిర్వహించాలని కేటీఆర్ సూచించారు. అయితే ఈసారి నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని కోరారు. సాంకేతికతను ఉపయోగించి పరీక్షా పత్రాల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పునఃపరీక్ష నిర్వహణలో జాప్యం జరిగితే విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వేగంగా నిర్ణయాలు తీసుకుని అభ్యర్థులకు స్పష్టత ఇవ్వాలని కేంద్రానికి విన్నవించారు. ఈ భారీ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రభుత్వం బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త విద్యార్థి లోకానికి, వారి కుటుంబాలకు కేంద్రం జవాబుదారీగా ఉండాలని అన్నారు. మాటలతో సరిపెట్టకుండా చేతల్లో తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న శక్తుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తే దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వాలు మారినా విద్యార్థుల హక్కులు కాలరాయడం సహించరాని విషయమని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తాము పోరాడతామని ప్రకటించారు.

# మెడికల్ నీట్ పరీక్ష రద్దు

**విశాలభారతి, జాతీయం:**

దేశవ్యాప్తంగా వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేయడం విద్యార్థి లోకంలో పెను సంచలనం సృష్టించింది. మే 3, 2026వ తేదీన జరిగిన ఈ కీలక ప్రవేశ పరీక్షలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారణ కావడంతో అధికారులు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ప్రతిభావంతులైన విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న అక్రమార్కుల గుట్టు రట్టు కావడంతో పరీక్ష పారదర్శకతపై మరోసారి నీలినీడలు కమ్ముకున్నాయి. విద్యా వ్యవస్థను పట్టిపీడిస్తున్న ప్రశ్నపత్రాల లీకేజీ భూతం దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నింపింది. రాజస్థాన్ పోలీసులకు చెందిన స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ జరిపిన లోతైన విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. పరీక్ష ప్రారంభానికి ముందే సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టిన గెస్ పేపర్‌లోని సుమారు 140 ప్రశ్నలు అసలు ప్రశ్నపత్రంతో హూబహూ సరిపోలడం దర్యాప్తు అధికారులను విస్మయానికి గురిచేసింది. మొత్తం 720 మార్కులకు గాను దాదాపు 600 మార్కుల విలువైన ప్రశ్నలు ముందే లీక్ అయ్యాయని వెల్లడైంది. ఇంతటి భారీ స్థాయిలో ప్రశ్నపత్రం బహిర్గతం కావడం వ్యవస్థలో ఉన్న లొసుగులను బహిర్గతం చేస్తోంది. అక్రమార్కులు సాంకేతికతను వాడుకుంటూనే క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను తమకు అనుకూలంగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ కుంభకోణం వెనుక అంతర్రాష్ట్ర ముఠాల హస్తం ఉందన్న బలమైన అనుమానంతో కేంద్ర ప్రభుత్వం విచారణ బాధ్యతలను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కి అప్పగించింది.




ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించిన పోలీసులు ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్, రాజస్థాన్‌లోని సికార్, ఝున్ఝును ప్రాంతాల నుంచి 13 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అక్రమార్కులు నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా విస్తరించి రహస్యంగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు గుర్తించారు. దర్యాప్తు ముమ్మరం చేసే కొద్దీ మరిన్ని షాకింగ్ విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. నేరస్తులు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ప్రశ్నపత్రాల విక్రయం ద్వారా అక్రమార్కులు కోట్లాది రూపాయలు దండుకున్నట్లు సమాచారం. ఒక్కో విద్యార్థి వద్ద నుంచి సుమారు 5 లక్షల రూపాయల వరకు వసూలు చేసినట్లు విచారణలో తేలింది. పరీక్షకు కేవలం ఒక్కరోజు ముందు కొంతమందికి ఈ పేపర్‌ను రూ. 30,000 తక్కువ ధరకే విక్రయించినట్లు ఆధారాలు లభించాయి. కేరళలోని ఒక ప్రముఖ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థి ఈ మొత్తం లీక్ వ్యవహారంలో ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. విద్యావంతులే ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం విద్యా వ్యవస్థలోని నైతిక విలువల పతనాన్ని సూచిస్తోంది. పరీక్ష రద్దు నిర్ణయంతో దేశవ్యాప్తంగా దాదాపు 24 లక్షల మంది అభ్యర్థుల భవితవ్యం అంధకారంలో పడింది. ఏళ్ల తరబడి కష్టపడి చదివిన ప్రతిభావంతులు ఈ పరిణామంతో తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. మరోవైపు కొత్త పరీక్ష నిర్వహణకు సంబంధించి ఎన్‌టీఏ త్వరలోనే అధికారికంగా తేదీలను ప్రకటించనుంది. పరీక్షా కేంద్రాల ఎంపిక, ప్రశ్నపత్రాల తయారీలో అత్యంత గోప్యత పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. సమయం వృథా కాకుండా త్వరితగతిన పునర్ పరీక్ష నిర్వహించడం ఇప్పుడున్న అతి పెద్ద సవాలుగా మారింది. విద్యార్థులు మళ్లీ మానసిక ప్రశాంతతతో పరీక్షకు సిద్ధమవ్వడం కష్టతరమైన విషయమే. గతంలో 2024 సంవత్సరంలో జరిగిన నీట్ వివాదం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలకు దారితీసింది. ఆ సమయంలో ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానాన్ని ప్రకటించడమే కాకుండా కఠినమైన కొత్త చట్టాలను సైతం తీసుకువచ్చింది. అయినప్పటికీ మళ్లీ రెండేళ్ల తర్వాత అదే తరహాలో అక్రమాలు పునరావృతం కావడం అధికారుల వైఫల్యంగా కనిపిస్తోంది. వ్యవస్థలో ఎన్ని మార్పులు చేసినా అక్రమార్కులు కొత్త దారులు వెతుక్కోవడం ఆందోళనకరం. పారదర్శకతను కాపాడటంలో నిఘా సంస్థల పాత్రపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పకడ్బందీ చట్టాలు ఉన్నా అమలులో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రశ్నపత్రాల రక్షణ కోసం ఎన్‌టీఏ ఈసారి అత్యాధునిక సాంకేతికతను వినియోగించింది. జీపీఎస్ ట్రాకింగ్ అమర్చిన వాహనాలు, ఏఐ ఆధారిత సీసీటీవీ నిఘా, బయోమెట్రిక్ ధ్రువీకరణ, 5G సిగ్నల్ జామర్లను వాడినట్లు ప్రకటనలు చేసినా ఫలితం లేకుండా పోయింది. సాంకేతికతను మించి అక్రమార్కులు తమ తెలివితేటలను ప్రదర్శించడం వ్యవస్థను విస్మయానికి గురిచేస్తోంది. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది సహకారం లేకుండా ఇలాంటి లీకులు సాధ్యం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. డిజిటల్ భద్రతతో పాటు మానవ వనరుల పర్యవేక్షణ కూడా అత్యవసరమని ఈ ఘటన నిరూపించింది. కొత్తగా నిర్వహించే పరీక్షలోనైనా పారదర్శకత ఉంటుందా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రశ్నపత్రాల పంపిణీ విధానంలో సమూల మార్పులు చేయాలని విద్యావేత్తలు కోరుతున్నారు. బ్యాంకు లాకర్ల నుంచి పరీక్షా కేంద్రాలకు చేరే క్రమంలో ప్రతి అడుగును డిజిటల్ పద్ధతిలో పర్యవేక్షించాల్సి ఉంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. విద్యార్థులకు భరోసా కల్పించేలా విచారణ వేగంగా సాగాలి. కేవలం నిందితులను పట్టుకోవడమే కాకుండా మూలాలను పెకిలించి వేయాలి. అహర్నిశలు శ్రమించి వైద్య విద్యను కెరీర్‌గా ఎంచుకోవాలనుకునే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఈ లీకులు శరాఘాతంగా మారాయి. డబ్బున్న వారు ప్రశ్నపత్రాలను కొనుగోలు చేసి సీట్లు పొందితే అర్హులైన వారు వెనుకబడిపోతారు. ఇది సామాజిక న్యాయానికి విరుద్ధం. వైద్యం వంటి పవిత్ర వృత్తిలోకి అక్రమ మార్గాల్లో ప్రవేశించడం సమాజానికి ప్రమాదకరం. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిని ఉగ్రవాదులతో సమానంగా చూడాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. సమాజం మొత్తం ఈ అన్యాయంపై గళం విప్పాల్సిన సమయం వచ్చింది. వైద్య విద్య ప్రవేశాల్లో పారదర్శకతను పునరుద్ధరించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. విద్యార్థులు తమపై నమ్మకాన్ని కోల్పోకుండా అధికారులు వ్యవహరించాలి. ప్రతి చిన్న లోపాన్ని సరిదిద్దుకుంటూ పటిష్టమైన పరీక్షా విధానాన్ని రూపొందించాలి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తన విశ్వసనీయతను కాపాడుకోవడానికి ఇదే ఆఖరి అవకాశంగా భావించాలి. ప్రతిభ కలిగిన ప్రతి విద్యార్థికి న్యాయం జరిగినప్పుడే ఈ వ్యవస్థపై గౌరవం పెరుగుతుంది. లక్షలాది కుటుంబాల ఆశలను నిలబెట్టే దిశగా అడుగులు వేయాలని కోరుకుందాం. పౌర సమాజం కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండి అక్రమాలను ప్రశ్నించాలి.

# మోడీ ఉచిత సలహాలు మానుకో

- విదేశాంగ వైఫల్యమే సంక్షోభానికి మూలం
- రేవంత్ రెడ్డి హామీలు అమలు జరగాలే
- సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




**చౌటుప్పల్ విశాలభారతి:**

మండల కేంద్రంలో జరిగిన సిపిఐ ఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం. మోది.ఉచిత సలహాలు మానుకొని విదేశాంగ వ్యవహారాలను సరిదిద్దుకోవాలని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో మంగళవారం జరిగిన సిపిఐఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభ సూచికగా ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎండి పాషా పార్టీ జెండాను ఆవిష్కరించారు. రొడ్డ అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...అమెరికా ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై చేస్తున్న ఆక్రమణ యుద్ధం ప్రభావంతో దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర ధరల పెరుగుదల కారణం అయినప్పటికీ విదేశాంగ వ్యవహారాలు మోడీ వైఫల్యాలతోనే దేశంలో ఈ పరిస్థితి నెలకొందన్నారు. అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్న ఇరాన్ రష్యాతో వ్యాపార సంబంధాలను వదిలేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు మోకారిల్లుతున్నడు తద్వారా అతి చౌకకు రావలసిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ కొరత ఏర్పడి ధరలు పైపైకి ఎగబాకుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విదేశాంగ వైఫల్యం చెంది నేడు మోదీ ప్రజలకు ఉచిత సలహాలు ఇస్తున్నారన్నారు. ప్రజలకు కావలసింది ఉచిత సలహాలు కాదని ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం కోసం కృషి చేయాలి అన్నారు. ఒకప్పుడు చట్టసభల్లో సమావేశాలు జరుగుతున్నాయంటే ప్రజలకు మేలు జరుగుతుందని అందరు భావించేవాళ్లు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారిందని చట్టసభలు ఏర్పాటు చేసి ప్రజలు సాధించుకున్న హక్కులను హరించడానికి చట్టాలను సవరిస్తున్నారని చెప్పారు. దేశంలో ఉన్న 29 చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్లను ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేస్తున్నారని తద్వారా ప్రజల హక్కులపై దాడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ చట్టం, విత్తన చట్టం ద్వారా రైతులకు ఆ చట్టాలు గుదిబండగా మారాయని చెప్పారు. దేశంలో మైనార్టీలకు ఎస్సీ ఎస్టీ బీసీలకు వ్యతిరేకంగా పాలన సాగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టాడని చెప్పారు. దేశంలో డీలిమిటేషన్ చేసి తన అనుకూలమైన ఎంపీ ఎమ్మెల్యే స్థానాలను పెంచుకునేందుకు మహిళా బిల్లు. ముసుగులో ప్రవేశపెట్టి ప్రతిపక్షాల ఐక్యతతో బిల్లు వీగిపోయిందన్నారు. నరేంద్ర మోడీ కార్మిక, మహిళా వ్యతిరేకి అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలక్షన్ల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి కేవలం ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే అమలు చేస్తూ దళితులకు ఇస్తామన్న 12 లక్షల దళిత బంధు కూలీలకు ఇస్తామన్న 12000, కౌలు రైతులకు ఇస్తామన్న 12,500 మహిళలకు ఇస్తామన్న 2500, కళ్యాణ్ లక్ష్మి తో పాటు తులం బంగారం అమలు జరగలేదన్నారు.

**చమురు నిలువల కోసం యుద్ధం**
**కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య.**

పెట్టుబడి సామ్రాజ్యవాద దేశాలలో సమస్యలు పెరిగిపోతున్నాయని ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు తమరు నిల్వలు ఉన్న దేశాలపై దాడి చేస్తూ అమెరికా ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై దాడి చేస్తుందని పేర్కొన్నారు. అమెరికాలో సైతం సోషలిస్టు పార్టీ 51% ఓట్లతో ట్రంపు అభ్యర్థిపై గెలుపొందినట్టు చెప్పారు. అమెరికాతో ఉన్న ఆదాని అంబానీల వ్యాపారం కొనసాగించడం కోసం మోదీ ట్రంప్ కు దాసోహం అయ్యారని చెప్పారు.140 కోట్ల ప్రజల ఆత్మ అభిమానాన్ని అమెరికాకు తాకట్టు పెట్టారని, అత్యంత సన్నిహితమైన ఇరాన్ దేశంపై ఇజ్రాయిల్ అమెరికా దాడి చేస్తే కనీసం ఖండించే పరిస్థితి లో కూడా మోడీ లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి కొండమడుగు నరసింహ కల్లూరు మల్లేశం మాటూరి బాలరాజు గౌడ్ జల్లెల పెంటయ్య గుంటూజు శ్రీనివాస్ చారి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా గోశిక కరుణాకర్ గంగాదేవి సైదులు జిల్లా గీత కార్మిక సంఘం అధ్యక్షులు రాగిరి కిష్టయ్య చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గౌడ్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ గడ్డం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు

**ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ కె నరేష్ కుమార్.. ఇద్దరికీ ఒక రోజు జైలు శిక్ష – ఐదుగురికి జరిమానా**




**ఇచ్చోడ, విశాలభారతి:** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై బోథ్ జేఎఫ్సీఎం న్యాయమూర్తి కె సందీప్ కుమార్ కఠినంగా స్పందించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికి ఒక రోజు జైలు శిక్ష విధించగా, మరో ఐదుగురికి జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు.జైలు శిక్ష పొందిన వారిలో నవహరే బాబారావు (33), తండ్రి కిషన్, మన్నూర్ గ్రామం, గుడిహత్నూర్ మండలం మరియు సిడాం సుభాష్ (32), తండ్రి భీంరావు, కుంటాల గ్రామం, నేరడిగొండ మండలం ఉన్నారు.ఈ సందర్భంగా ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ కె నరేష్ కుమార్ మాట్లాడుతూ, డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు.ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రమాదాలకు కారణమవుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ ఘటనల పట్ల పోలీసులు ఇకపై మరింత కఠినంగా వ్యవహరిస్తారని ఆయన హెచ్చరించారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ శంకుస్థాపన



**మరిపెడ,విశాలభారతి:** మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని టీలావత్ తండాలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గాలివారిగూడెం సర్పంచ్ నారెడ్డి కవితా రెడ్డి, సుదర్శన్ రెడ్డి దంపతులు తమ సొంత ఖర్చులతో ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చారణల నడుమ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించగా గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయ నిర్మాణం పూర్తయిన అనంతరం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవనుందని గ్రామ పెద్దలు తెలిపారు. సర్పంచ్ కవితా రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం ఆలయ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు సహకరించి ఆలయ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**మరిపెడ,విశాలభారతి:** మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది సేవలను కొనియాడుతూ ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రోగుల ఆరోగ్య పరిరక్షణలో, ప్రాణాలను కాపాడడంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. రాత్రింబవళ్లు అంకితభావంతో సేవలు అందించే నర్సులు వైద్య రంగానికి వెన్నెముకలని కొనియాడారు. నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పీహెచ్‌సీ పరిధిలో పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, ఇతర ఆరోగ్య కార్యకర్తలను శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో వారు చూపుతున్న ప్రతిభ, సేవా తపనను వైద్యాధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజిత, డాక్టర్ స్వామి,డాక్టర్ సౌజన్య, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పర్యవేక్షకురాలు లక్ష్మి కుమారి, పల్లె దవాఖాన సిబ్బంది ఝాన్సీ, ఉపేంద్ర, అఖిల, సౌజన్య, సరిత, ఆరోగ్య సహాయకుడు వీరయ్య, నర్సింగ్ అధికారులు, సహాయక నర్సు మిడ్‌వైఫ్‌లు (ఏఎన్‌ఎంలు) మరియు పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్**




**విశాలభారతి, గోదావరిఖని:** రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సి యం ఆర్ యఫ్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు ఆధునిక ప్రయోగశాలలు

**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**విశాలభారతి, రామగుండం:** రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా నిర్మించబడిన ఆధునిక హైస్కూల్ ప్రయోగశాల భవనాన్ని ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో సుమారు రూ.1.50 కోట్ల వ్యయంతో ఈ ప్రయోగశాల నిర్మించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ స్థాయి విద్యా సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగేందుకు ఈ ప్రయోగశాల ఎంతో దోహదపడుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతుల ప్రత్యేక పూజలు

**విశాలభారతి , రామగుండం :** గోదావరిఖని హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ,వారి సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి హనుమాన్ జంక్షన్ గుట్టపై వెలసిన ప్రసిద్ధ ధనుర్బాణ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా ఎమ్మెల్యే దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ప్రజలందరు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అత్యాచార కేసులో 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**రూ.7,000 జరిమానా**
**విధించిన పెద్దపల్లి కోర్టు**

**విశాలభారతి, పెద్దపల్లి:**

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలానికి చెందిన ఫిర్యాదుదారు శుక్రవారం రోజున ఉదయం 6 గంటలకు ఉపాధి హామీ పనికి వెళ్లగా, ఆమె కుమార్తె అయిన బాధితురాలు ఇంటి వద్ద ఒంటరిగా ఉన్నది.అదే గ్రామానికి చెందిన రాయమల్లు, బాధితురాలి ఇంట్లో ఎవరూ లేరని గమనించి,ఉదయం సుమారు 9 గంటల సమయంలో బాధితురాలు ఇంటి ముందు రేకుల కింద కూర్చొని ఉండగా, ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించాడు.అనంతరం బాధితురాలి చేయి పట్టుకుని బలవంతంగా ఇంట్లోకి లాక్కెళ్లి,ఆమె ఎంత చెప్పినా వినకుండా బలవంతంగా, అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించి అక్కడి నుంచి పరారయ్యాడు. తర్వాత ఉపాధి హామీ పనికి వెళ్లి తిరిగి వచ్చిన తన తల్లికి బాధితురాలు జరిగిన విషయాన్ని తెలియజేయగా, ఫిర్యాదుదారు వెంటనే తన కుమార్తెను తీసుకుని పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అప్పటి ఎస్ఐ జి. అశోక్ రెడ్డి కి ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేయబడింది. అప్పటి సీఐ జి. సుబ్బారెడ్డి విచారణ ప్రారంభించి నేరస్తుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. అనంతరం పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసును ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు, పెద్దపల్లి విచారించింది. న్యాయమూర్తి కె. సునీత ఇరుపక్షాల వాదనలు విని,నేరస్తుడు మాచర్ల @ రాచర్ల రాయమల్లు నేరం చేసినట్లు రుజువుకావడంతో అతనికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.7,000 జరిమానా విధించారు. నేరస్తునికి శిక్ష పడడంలో కీలక పాత్ర పోషించిన అధికారులు ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్ సాక్షులను ప్రవేశపెట్టి, సమర్థవంతంగా వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించారు. పెద్దపల్లి డీసీపీ భూక్య రాంరెడ్డి , ఏసీపీ జి.కృష్ణ పర్యవేక్షణలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంలో సహకరించిన పొన్నమనేని రంజిత్ రావు , సిఐ సుల్తానాబాద్ , ఎస్ఐ దీకొండ రమేష్ , పోత్కపల్లి, కోర్ట్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస్, హెచ్‌సీ204 జె.రాజుయాదవ్, పీసీ2332, సి.ఎం. ఎస్ పి. కోటేశ్వరరావు, హెచ్‌సీ2465లను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## బండి భగీరథ పై చర్యలు తీసుకోవాలి




**బీఆర్ఎస్ నేతల నిరసన దిష్టిబొమ్మ దహనం**

**చౌటుప్పల్ విశాలభారతి:**

మున్సిపల్ కేంద్రంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ పై నమోదైన కేసులో తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు వలిగొండ రోడ్డులో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బండి సంజయ్ దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేశారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, మైనర్ బాలిక కేసులో భగీరథపై పోక్సో చట్టం కింద కేసు నమోదైందని ఆరోపించారు. బాధిత కుటుంబం మూడు నెలల క్రితమే ఫిర్యాదు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అధికార ప్రభావంతో కేసును ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బండి సంజయ్ తన కుమారుడిని వెంటనే పోలీసులకు అప్పగించాలని, కేంద్ర మంత్రివర్గం నుంచి తప్పించాలని, ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై కూడా విమర్శలు చేశారు.బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్స్ కొయ్యడ శేఖర్, ఉదరి యాదయ్య, ఉడుగు మల్లేశం, తాడూరి పరమేష్, మునుకుంట్ల సత్యనారాయణ, ఢిల్లీ శంకర్ రెడ్డి, ఎండి అతర్ పాషా, ఎండి మున్నా, జమీర్, చుక్క యాదయ్య, చేవగోని మహేష్ గౌడ్, జాని యాదవ్, ఊదరి శ్యామ్, గుండెబోయిన వెంకటేశం యాదవ్, నాగరాజు, ఆరుట్ల లింగస్వామి, ఇమ్మడి ఈశ్వర్, ఊదరి రాజేష్,అత్తు, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ నంబర్ ప్లేట్ కేసు

**నిందితుడిని అరెస్ట్ చేసిన**
**అత్తాపూర్ పోలీసులు**




**రాజేంద్రనగర్, విశాలభారతి :**

హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీసులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ తనిఖీల్లో భాగంగా నకిలీ నంబర్ ప్లేట్ ఉపయోగిస్తున్న వ్యక్తిని గుర్తించి, అత్తాపూర్ పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. ఈ ఘటన నగరంలో చర్చనీయాంశంగా మారింది. పోలీసుల వివరాల ప్రకారం, నిందితుడు సయ్యద్ రిజ్వాన్ అలీ (28) రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని ఉప్పర్‌పల్లికి చెందినవాడు. ట్రాఫిక్ చలాన్ల నుంచి తప్పించుకోవాలనే ఉద్దేశంతో తన హ్యుందాయ్ క్రెటా వాహనానికి MH04KW7706 అనే నకిలీ నంబర్ ప్లేట్‌ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ఈ చర్యల వల్ల అసలు వాహన యజమాని అయిన ముంబై నివాసి యశ్ మనోజ్ పాల్‌రేచాపై అన్యాయంగా చలాన్లు నమోదవుతున్నాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 547/2026 కింద భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్లు 318(4), 319(2) మరియు మోటారు వాహనాల చట్టం సెక్షన్ 192 కింద కేసు నమోదు చేశారు. నిందితుడికి నోటీసులు జారీ చేసి, అసలు వాహనం వివరాలను కనుగొనేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా, నకిలీ లేదా మార్పు చేసిన నంబర్ ప్లేట్ల వినియోగం తీవ్రమైన నేరమని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి కేసులను గుర్తించేందుకు సీసీటీవీ కెమెరాలు మరియు ANPR సాంకేతికతను వినియోగిస్తున్నట్లు తెలిపారు. అలాగే, వాహన నంబర్ ప్లేట్ దుర్వినియోగంపై అనుమానం ఉన్నవారు వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌కి చైర్మన్‌ని నియమించాలి




**రామన్నపేట, విశాలభారతి;** రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామంలో క్షౌర వృత్తిదారుల సమస్యలపై నిర్వహించిన గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం వేముల దయాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్షౌర వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన మేమూ ఎంతో మాకు అంత వాటా కేటాయించి వెంటనే నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ తో పాటు జిల్లాకో డైరెక్టర్ ని నియమిస్తూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఇచ్చిన హామీల అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని అలాగే రాష్ట్రంలో నాయి బ్రాహ్మణ , వృతి దారుల పట్ల సామాజిక కుల వివక్ష తో దాడులు జరుగకుండా వృత్తి రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.. వృత్తిదారులు కేవలం కేశాలంకరణ కే పరిమితం కాకుండా సమాజంలో మంగళ వాయిద్యాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో కీలకపాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు.అలాగే ఆధునిక పరికరాలపై అవగాహన మరియు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు . ఇలా రకాలుగా ఇబ్బంది పడుతున్న పలు సమస్యలపై నిరంతరం పోరాట కార్యక్రమాలు రూపొందిస్తూ ముందుకు సాగుతున్నమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షౌర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల సైదులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు చెన్నారపు సత్తయ్య గ్రామ నాయకులు వేముల దుర్గయ్య , రాము , నరేష్ , మచ్చ గిరి , అనిల్ , వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

- హనుమ నామస్మరణముతో మారుమోగిన దేవాలయం ప్రాంగణం
- భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నగ్రామ ప్రజలు భక్తులు



**రామన్నపేట, విశాలభారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో ఎంతో మహిమా నిత్యం గల అతి పురాతన దేవాలయం భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న శ్రీ ఆంజనేయ స్వామి జయంతి కార్యక్రమం గ్రామంలో ఆలయ శాశ్వత చైర్మన్ మాజీ గ్రంథాలయ చైర్మన్ జెల్లా మార్కండేయ, సారధ్యంలో అంగరంగ వైభవంగా ఆలయ ప్రాంగణంలో స్వామివారి పూజా కార్యక్రమాలు హోమ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రాంగణం జై హనుమాన్ జై జై హనుమాన్ అంటూ స్వామి వారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది అనంతరం గ్రామవాసి కోడి పాండు నాథ్ వర్షిని దంపతులచే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, మాజీ సర్పంచ్ రాపోలు శివరంజని బలరాం, మాజీ ఉప సర్పంచ్ జిల్లా శ్రీనివాస్, కన్నఘట్ట నరసింహ, అడ్వకేట్ కందగట్ల శ్రీనివాసులు, అడ్వకేట్ కునూరు శ్రీనివాస్ గౌడ్, గందూరి వెంకటేశ్వర్లు, అంతటి మల్లేశం గౌడ్, జెల్లా మల్లేశం, రచ్చ ఆనంద్, జెల్లా రఘురాములు, పబ్బు ధనుంజయ జ్యోతి గౌడ్, శాన గోందగోపాల్, మేడి కృష్ణ రేవతి, రాపోలు అరవింద్, రచ్చ మోహన్, రాపోలు అశోక్ ,కనుకు రాము, కునూరు చంద్రకాంత్, బొడ్డుపల్లి నవీన్, కునూరు వెంకటేష్, మేడి కృష్ణ ,నాయిని మల్లేశం, బడుగు శివకుమార్, బొడ్డుపల్లి రాజు, జెల్లా సుధీర్, బద్దుల మల్లేశం, కడారి శ్రీనివాస్, జె ల్లా అరుణ్ కుమార్, వనం వెంకటేష్ ,దేవాలయ ప్రధాన అర్చకులు నిత్యానందం ,ఆలయ సిబ్బంది మేడిశంకరయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్య మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**మహబూబాబాద్, విశాలభారతి:** చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ రాజమహేంద్రవరం లో నిర్వహించనున్న 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల పోస్టర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, గుర్రపు సత్యనారాయణ లతో కలిసి మంగళవారం కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతిని భావితరాలకు అందించేందుకు ఇలాంటి సాహిత్య మహాసభలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులు, కవులు, రచయితలు, కళాకారులను ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. యువతలో తెలుగు భాషపై మమకారం పెంచేందుకు, సాహిత్యంపై ఆసక్తి కలిగించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. శ్రీ శ్రీ కళావేదిక కార్యదర్శి కవి రచయిత గుర్రపు సత్యనారాయణ మాట్లాడుతూ, వచ్చే నెల 6,7 తేదీలలో జరగనున్న ఈ మహాసభలకు దేశ విదేశాల నుండి ప్రముఖ కవులు, రచయితలు, సాహితీవేత్తలు హాజరవుతారని తెలిపారు. కవి సమ్మేళనం, పుస్తక ఆవిష్కరణలు, సాహిత్య చర్చా గోష్ఠులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కవులు రేణుకుంట్ల లక్ష్మికాంతారావు, బాణాల వీరయ్య బొడ్డు పల్లి పాపయ్య పాల్గొన్నారు.

DISTRICT news
WWW.VISHALABHARATI.COM
విశాల భారతి

# మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన షేక్ ఖాదర్ బాబా

- **బేతోలులో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు**
- **ముస్లిం భక్తుడు షేక్ ఖాదర్ బాబా**

**మహబూబాబాద్, విశాలభారతి:**

మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆరవ వార్డు బేతోలు గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన పర్వదినంగా భావించే ఈ సందర్భంగా గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రీరాముడి పరమభక్తుడైన ఆంజనేయ స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, హారతులు, భజనలు నిర్వహించారు.



ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ముస్లిం సోదరుడు

ఈ వేడుకల్లో ముస్లిం సోదరుడు షేక్ ఖాదర్ బాబా పాల్గొని మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలతో కలిసి భక్తి భావంతో ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. భిన్న మతాలకు చెందిన ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి పండుగలను జరుపుకోవడం గ్రామంలో సోదరభావాన్ని మరింత బలపరిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

**గ్రామ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు**

హనుమాన్ జయంతి సందర్భంగా షేక్ ఖాదర్ బాబా మాట్లాడుతూ, "ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామం ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలి. ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలి. ప్రతి కుటుంబంలో శాంతి, ఐక్యత నెలకొనాలి" అని ఆకాంక్షించారు. భక్తుల సకల కోరికలు నెరవేరాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం**

ఉదయం నుంచే ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుని, ఆంజనేయ స్వామికి వడమాలలు సమర్పించారు. ఆలయ ప్రాంగణమంతా జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో మార్మోగింది. గ్రామ యువకులు, పెద్దలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

**ఐక్యతకు నిదర్శనంగా బేతోలు గ్రామం**

మత భేదాలు లేకుండా అందరూ కలిసి పండుగలను జరుపుకోవడం భారతీయ సంస్కృతిలోని గొప్పతనమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. షేక్ ఖాదర్ బాబా ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేయడం గ్రామంలో సామరస్య వాతావరణాన్ని మరింత బలోపేతం చేసిందని వారు తెలిపారు.

## పెరిక కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయం



**రామన్నపేట, విశాలభారతి:** పెరిక కులస్తులను గుర్తించి, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట సుధాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దేశంలోనే ఎక్కడ లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో పెరిక కులాన్ని గుర్తించి, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా దొంగరి వెంకటేశ్వర్లుని, ఉపాధ్యక్షులుగా బుడిగం శ్రీనివాస్ ని నియమించడం ఎంతో సంతోషకరమైన విషయం అందుకుగాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, మంత్రులు పొన్నం ప్రభాకర్ కి, ఉత్తంకుమార్ రెడ్డి కి ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ,యాదాద్రి జిల్లా పెరిక కులస్తుల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదములు ఇదేవిధంగా మా పెరిక కులాన్ని అంచలంచలుగా ఎదగడానికి మీ తోడ్పాటు ఎంతో అవసరం రాబోయే ఎలక్షన్లలో మాకు ప్రత్యేక కోటాను ఏర్పాటు చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు ఉగ్గే రాజేష్, కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులు స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి

**సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం**



**రామన్నపేట, విశాలభారతి:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో భాగంగా ఉచిత కరాటే శిక్షణ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం ప్రారంభించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు, కరాటే వంటి యుద్ధకళలు విద్యార్థుల్లో ధైర్యాన్ని పెంచడమే కాకుండా స్వీయ రక్షణకు కూడా ఉపయోగపడతాయని తెలిపారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచితంగా శిక్షణలు అందించడం జరుగుతుందని అన్నారు, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు క్రీడలు, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. భవిష్యత్తులో కూడా గ్రామంలో విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలకు గ్రామ పంచాయతీ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ రాచకొండ రాజు,నాయకులు తాళ్ళపల్లి జితేందర్,గంటెపాక శివ కుమార్,తొలుపునూరి చంద్ర శేఖర్,బూడిద బిక్షం, జంపాల ఉమాపతి, ఆకుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష రద్దుకు కేంద్రం బాధ్యత వహించాలి



**అర్బన్ DCC అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ**

**నిజామాబాద్, విశాలభారతి:** దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై నిజామాబాద్ అర్బన్ DCC అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ గారు స్పందించారు. మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షను రద్దు చేశారని అన్నారు. నీట్ పరీక్ష రద్దుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, సెంట్రల్ ఎడ్యుకేషన్ మినిస్ట్రీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థులు తమ అకడమిక్ ఇయర్‌ను కోల్పోయే అవకాశం ఉందన్నారు. నీట్ పరీక్ష రద్దుపై బీజేపీ ప్రభుత్వం చర్చ చేపట్టాలన్నారు. దేశంలో అనేక విషయాలపై చర్చ చేసే బీజేపీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీకి పాలనపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు, సామాన్యుడి అవసరం బీజేపీకి వద్దా అని నిలదీశారు. నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు ఖర్చు పెట్టి కోచింగ్‌లు ఇప్పించి నీట్ పరీక్ష రాయించారని తెలిపారు. రాజస్థాన్‌లో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్రం పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలన్నారు. విద్యార్థుల అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బొబ్బిలి రామకృష్ణ గారు డిమాండ్ చేశారు.

## సామాజిక అంచనాలకు అనుగుణంగా సాంకేతికత అభివృద్ధి చెందాలి

**చైతన్య యూనివర్సిటీలో పీహెచ్‌డీ పట్టా ప్రదానోత్సవం**



**మొయినాబాద్ , విశాలభారతి:** సాంకేతికత సామాజిక అంచనాలకు అనుగుణంగా పరిణామం చెందాలని చైతన్య డీమ్డ్ టుబీ యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ సీహెచ్.వీ. పురుషోత్తంరెడ్డి అన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్‌నగర్‌లో గల చైతన్య డీమ్డ్ టుబీ యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ఈఈజీ, ఎలక్ట్రోఎన్సెఫలోగ్రామ్ ఆధారిత ఎపిలెప్టిక్ సెజర్ గుర్తింపు డీప్ లెర్నింగ్ ద్వారా అనే అంశంపై పరిశోధన పూర్తి చేసిన సురేష్ నల్లకు పీహెచ్‌డీ డిగ్రీ పట్టాను అందజేశారు. ఈ పరిశోధనను డాక్టర్ కె. సీతారాం పర్యవేక్షణలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ రంగంలో జరుగుతున్న పరిశోధనలు దేశ అభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు. డీప్ లెర్నింగ్ సాంకేతికతను ఉపయోగించి ఈఈజీ ఆధారంగా మూర్ఛల లక్షణాలను గుర్తించే పరిశోధన బయోమెడికల్ సిగ్నల్ ప్రాసెసింగ్ మరియు కృత్రిమ మేధస్సు రంగాల్లో ముఖ్యమైన ముందడుగుగా అభివర్ణించారు. మెదడు తరంగాల్లో కనిపించే అసాధారణ సంకేతాలను ఆటోమేటిక్‌గా గుర్తించే విధానంపై జరిగిన ఈ పరిశోధన అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి పరిశోధనలు దేశానికి గర్వకారణమే కాకుండా భవిష్యత్తు సాంకేతిక అభివృద్ధికి బలమైన పునాదిని ఏర్పరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్. సాత్విక రెడ్డి, వైస్ ఛాన్సలర్ జీ. శంకర్ లింగం, రిజిస్ట్రార్ ఎం. రవీందర్, క్రిస్టోఫర్, ఏ. రాజు, ఎం. జగదీశ్వర్, బి. రాజేందర్ రెడ్డి, డాక్టర్ ఈ. జగదీష్ కుమార్, డాక్టర్ కె. సీతారాం, డాక్టర్ వీ. కృష్ణానాయక్, డాక్టర్ డి. నరసయ్య, డాక్టర్ ఎస్. సునీల్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి



- **ఆయన కుమారుడిపై పోక్సో కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి**
- **బాధితులకు న్యాయం చేయకుండా బీజేపీ నేతలు ఒత్తిళ్లు తెస్తున్నారు - సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి తీవ్ర ఆరోపణలు**

**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :**

చిన్నారుల రక్షణ కోసం అమల్లో ఉన్న పోక్సో చట్టాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యవహరిస్తున్నారని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. మహిళల భద్రత, చిన్నారుల రక్షణపై బీజేపీ ప్రభుత్వం మాటల్లో ఒకటి - చేతల్లో మరోలా వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ... పోక్సో వంటి అత్యంత కీలకమైన చట్టాన్ని రాజకీయ ప్రభావంతో నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై వచ్చిన ఆరోపణలు చాలా తీవ్రమైనవి. వెంటనే ఆయనపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి. కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి బాధితులకు తక్షణ న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు. అలాగే ఒక సాధారణ వ్యక్తిపై ఆరోపణలు వస్తే పోలీసులు వెంటనే చర్యలు తీసుకుంటారు. కానీ అధికార పార్టీలకు చెందిన వారిపై మాత్రం చట్టాలు పనిచేయకపోవడం దురదృష్టకరం. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా కొనసాగడం దేశ మహిళలకు, చిన్నారులకు తప్పు సంకేతాలు పంపుతున్నది. నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలి. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను బర్తరఫ్ చేయాలి అని స్పష్టం చేశారు. బీజేపీ నాయకులు 'బేటీ బచావో - బేటీ పడావో' అంటూ ప్రచారం చేసుకుంటూ, మరోవైపు మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని రక్షించే ప్రయత్నం చేయడం ప్రజలను మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. చిన్నారులపై జరిగే లైంగిక దాడుల విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండకూడదు. బాధిత కుటుంబంపై ఒత్తిళ్లు, బెదిరింపులు తీసుకువస్తే సిపిఐ పార్టీ ఊరుకోదు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తాం అని హెచ్చరించారు. బాధితులకు పూర్తి రక్షణ కల్పించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ముత్యాల యాదిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మండలం సిపిఐ పార్టీ నాయకులు అజ్మీర హరి సింగ్ నాయక్ , మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్తాపూర్‌లో హత్య కేసును ఛేదించిన పోలీసులు



**రాజేంద్రనగర్, విశాలభారతి :**

అత్తాపూర్ ప్రాంతంలో సంచలనం రేపిన హత్య కేసును పోలీసులు కేవలం ఒకే రోజులో ఛేదించారు. టాస్క్‌ఫోర్స్ రాజేంద్రనగర్ బృందం సహకారంతో అత్తాపూర్ పోలీసులు వేగంగా చర్యలు తీసుకుని నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. మే 9 రాత్రి ఖుషి ఫంక్షన్ హాల్ సమీపంలో మెహిదీపట్నం లాంగర్ హౌస్‌కు చెందిన మహ్మద్ హుస్సేన్ అలియాస్ వసీమ్ (24)పై కొందరు వ్యక్తులు దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన వసీమ్‌ను ఆస్పత్రికి తరలించగా, మే 10 తెల్లవారుజామున ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వసీమ్ ఏసీ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. ప్రాథమిక విచారణలో గంజాయి సరఫరా వ్యవహారమే ఈ హత్యకు కారణమని పోలీసులు గుర్తించారు. వసీమ్ రూ.700 అడ్వాన్స్ తీసుకుని గంజాయి ఇవ్వకపోవడంతో పాటు డబ్బు కూడా తిరిగి ఇవ్వకపోవడం వల్ల నిందితులతో వివాదం ఏర్పడింది. ఈ వివాదం నేపథ్యంలో మే 9 రాత్రి నిందితులు వసీమ్‌ను అడ్డగించి మొదట దాడి చేసి, అనంతరం మరో ప్రాంతానికి తీసుకెళ్లి మళ్లీ దారుణంగా కొట్టినట్లు పోలీసులు తెలిపారు. తరువాత అతన్ని ఏజీ



కాలేజ్ మెయిన్ గేట్ వద్ద వదిలేసి పరారయ్యారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు మరియు ప్రత్యక్ష సాక్షుల సహాయంతో పోలీసులు మొత్తం 10 మంది నిందితులను గుర్తించారు. అందులో 8 మందిని అరెస్ట్ చేసి, మరొకరిపై విచారణ కొనసాగుతోంది. అరెస్ట్ అయిన వారిలో కొంగల్ల ప్రశాంత్, మిట్ట జగదీష్, రామ్ రోషన్ యాదవ్, గరుడ తరుణ్ కుమార్, అరుకల నిఖిల్, గుల్లులోత్ రాజ్‌కుమార్, కాపులూరి వెంకల్‌రావు అలియాస్ వెంగా, మంకాల ప్రశాంత్ అలియాస్ సోను, జన్‌వాడే సోను ఉన్నారు. కేసుకు సంబంధించి ఈకో ఈవీ వాహనం, మొబైల్ ఫోన్లు, యాక్టివా స్కూటీ, ప్యాషన్ బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేవలం ఒకే రోజులో కేసును ఛేదించిన అత్తాపూర్ పోలీస్ బృందాన్ని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

## తెలుగు సాహిత్యానికి గాంధీ చేయూత



**మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గాంధీ**

**మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన పీఏసీ చైర్మన్**

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**

జూన్ 6, 7 తేదీల్లో రాజమహేంద్రవరంలో జరగనున్న ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల గోడపత్రికను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సోమవారం తన నివాసంలో ఆవిష్కరించారు. తెలుగు భాష, సాహిత్య అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా గాంధీ హామీ ఇచ్చారు.మహాసభల జాతీయ సమన్వయకర్త, శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షుడు మోటూరి నారాయణరావు, ప్రధాన కార్యదర్శి రవీంద్రబాబు అరవా, ఉపాధ్యక్షుడు జె.వి. కుమార్ చేపూరి, ప్రముఖ కవి గూండ్ల నారాయణ తదితరులు గాంధీని కలిసి శాలువాతో సత్కరించారు. సాహితీ రంగానికి గాంధీ అందిస్తున్న ప్రోత్సాహాన్ని కవులు, రచయితలు కొనియాడారు.

## వీధి కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు



**హస్తినాపురం:** హస్తినాపురం డివిజన్ టీచర్స్ కాలనీ ఫేస్2లో తమ ఇంటి సెల్లార్ వద్ద సోమవారం రాత్రి 8 గంటల సమయంలో ఆడుకుంటున్న అద్విక్ అనే బాలుడిపై ఒక్కసారిగా 10 వీధి కుక్కలు విచక్షణారహితంగా దాడి చేశాయి. ఈ దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు హుటాహుటిన బాలుడిని కామినేని ఆసుపత్రికి తరలించారు. బాలుడి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. సిద్దిపేటకు చెందిన అద్విక్.. వేసవి సెలవులు కావడంతో తన పిన్ని వాళ్ల ఇంటికి వచ్చాడు,విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, తదితరులు ఆసుపత్రిని సందర్శించి బాలుడిని పరామర్శించారు. కుటుంబసభ్యులకు ధైర్యాన్ని నింపారు. బాలుడికి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని వారు అన్నారు. బాలుడి వైద్య ఖర్చులు ప్రభుత్వమే పూర్తిగా భరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, బాలుడి కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నగరంలో జీహెచ్ఎంసీ పర్యవేక్షణ కొరవడటంతోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని జీహెచ్ఎంసీ అధికారులపై ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## డీజీపీను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్**



**విశాల భారతీ, అబ్దుల్లాపూర్మెట్ :** తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీజీపీ సి.వి. ఆనంద్ ని మంగళవారం రోజు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో డీజీపీ సమర్థవంతంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువై సేవలు అందించాలని కోరారు. అనంతరం నూతన డీజీపీ సి.వి. ఆనంద్ కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో తుర్కయంజాల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొత్తకుర్మ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**అభయాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు – భక్తిశ్రద్ధలతో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** హనుమాన్ జయంతి సందర్భంగా మన్సూరాబాద్‌లోని శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో కొలువుదీరిన అభయాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని లలితా సహస్రనామ పారాయణ బృందం ఆధ్వర్యంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు శ్రీ ఆంజనేయ స్వామి నామస్మరణతో ఆలయాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు.అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ఫౌండర్ చైర్మన్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హనుమాన్ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువత మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## నీటి సరఫరా అంతరాయం



**పలు వార్డులకు 24 గంటల పాటు నిలిపివేత**

**రాజేంద్రనగర్, విశాలభారతి :** నార్సింగి మున్సిపాలిటీకి చెందిన మణికొండ, నేక్నాపూర్, గండిపేట్, నార్సింగి, కోకాపేట్ వార్డుల ప్రజలకు తాత్కాలికంగా నీటి సరఫరా అంతరాయం ఏర్పడింది. శంకర్‌పల్లి సమీపంలో 1200 మిల్లీమీటర్ల వ్యాసం గల ప్రధాన తాగునీటి పైప్‌లైన్ అకస్మాత్తుగా పగిలిపోవడంతో ఈ సమస్య తలెత్తినట్లు అధికారులు తెలిపారు. ఈ కారణంగా పై పేర్కొన్న ప్రాంతాలకు వచ్చే 24 గంటల పాటు నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్ బి ) నార్సింగి సర్కిల్ వెల్లడించింది. పైప్‌లైన్ మరమ్మత్తుల కోసం అత్యవసర బృందాలు వెంటనే పనులు ప్రారంభించి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాయి. ఇదిలా ఉండగా, నీటి సరఫరాలో అంతరాయం కలగనున్నందున ప్రజలు ముందస్తుగా తాగునీటిని నిల్వ చేసుకోవాలని, అవసరమైతే ప్రత్యామ్నాయ నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. మరమ్మత్తు పనులు పూర్తయిన వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరించనున్నట్లు హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు సహకరించాలని సంబంధిత అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మదీనాగూడలో హనుమాన్ జయంతి వేడుకలు

**వీరాంజనేయుడికి ప్రత్యేక పూజలు, రథోత్సవం**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మదీనాగూడలోని శ్రీ మల్లన్న, ఎల్లమ్మ ఆలయంలో కొలువైన శ్రీ వీరాంజనేయ స్వామికి మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పరివార దేవతార్చన, పూర్ణాహుతి, పుణ్యాహవాచనం చేశారు.స్వామివారికి ఇష్టమైన పూజలు చేసి విశేషంగా అలంకరించారు.సాయంత్రం జెండా ఆవిష్కరణ అనంతరం రథోత్సవం నిర్వహించగా స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. హనుమాన్ జయంతి రోజు స్వామిని దర్శిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో ముద్దుంగుల మల్లేష్, లక్ష్మి, దయానంద్, ధనుష్,అనంతమ్మ కుటుంబ సభ్యులు స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాయాకర్పూరం అందజేశారు

## రూ.2.04 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**గచ్చిబౌలిలో స్మశాన వాటిక, సీసీ రోడ్లకు గాంధీ శంకుస్థాపన**

**గచ్చిబౌలి, విశాలభారతి:** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రాంగూడ, దర్గా వెస్ట్రన్ ప్లాజా కాలనీల్లో రూ.2.04 కోట్లతో చేపట్టే స్మశాన వాటిక, సీసీ రోడ్ల పనులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మంగళవారం శంకుస్థాపన చేశారు. నానక్‌రాంగూడలో రూ.80 లక్షలతో స్మశాన వాటిక అభివృద్ధి, సుందరీకరణ పనులు, వెస్ట్రన్ ప్లాజాలో రూ.1.24 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. స్మశాన వాటికను మహాప్రస్థానం తరహాలో సకల సదుపాయాలతో తీర్చిదిద్దుతామని, పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని, మౌలిక వసతులకు పెద్దపీట వేస్తామని గాంధీ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



**అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న గాంధీ**

# యాదవ సహకార కార్పొరేషన్ నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం

**జక్కిడి శివచరణ్ రెడ్డి నివాసంలో శుభాకాంక్షల వెల్లువ**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్:** తెలంగాణ రాష్ట్ర యాదవ సహకార కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మారబోయిన రఘునాథ్ యాదవ్, వైస్ చైర్మన్‌గా నియమితులైన గజ్జి భాస్కర్ యాదవ్‌లను యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మన్సూరాబాద్‌లోని తన నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జక్కిడి శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ... రఘునాథ్ యాదవ్ మరియు భాస్కర్ యాదవ్ నాయకత్వంలో యాదవ సహకార కార్పొరేషన్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. యాదవ సామాజిక వర్గం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందే దిశగా వారు విశేష కృషి చేస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. ప్రభుత్వం యాదవుల అభ్యున్నతికి తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.నూతన బాధ్యతలు స్వీకరించిన నాయకులు ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి యాదవ సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ కమిటీ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, జక్కిడి సత్యతేజ రెడ్డి, పోచనాబోయిన రఘు యాదవ్, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన అనూష



**పాల్వంచ విశాలభారతి:** ఫిబ్రవరి 2న గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సామూహిక కీబోర్డ్ కార్యక్రమంలో 22 దేశాల నుంచి 2000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు పాల్గొన్నారు. ఏకకాలంలో ప్రదర్శన నిర్వహించారు. గంట సేపు ఆగకుండా కీబోర్డును ప్లే చేశారు. వీరిలో ప్రతిభ చూపిన 777 మంది మే రికార్డు పుస్తకంలో చోటు దక్కించుకున్నారు. ప్రతిభ చాటిన 777 మంది విద్యార్థులకు గిన్నిస్ వరల్డ్ రికార్డు ధృవపత్రాలను అందించారు. పాల్వంచ పట్టణానికి చెందిన కండేల్ నతానియేల్ కుమార్తె అనూష హల్లెల్ మ్యూజిక్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో స్కూల్ వ్యవస్థాపకుడు అగస్టిన్ ద్వారా మంగళవారం గిన్నిస్ పత్రాలు అందుకున్నారు.

# జీనియస్ వరల్డ్ రికార్డ్స్‌లో శృతి ప్రియ ప్రతిభ

**మణుగూరు, విశాలభారతి :** పట్టణంలోని మోంటిస్సోరి పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రతిభ చాటింది. పట్టణంలోని ప్రియా టెంట్ హౌస్ యజమాని సురేష్ కుమార్తె శృతి ప్రియా స్థానిక మోంటిస్సోరి పాఠశాలలో చదువుతోంది. ఫిబ్రవరి 2న విజయవాడలోని ఓ మ్యూజిక్ స్కూల్లో వివిధ దేశాల నుంచి రెండు వేల మంది కీబోర్డు వాయిద్య కళాకారులు ఏకకాలంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన గిన్నిస్ రికార్డు సాధించింది. ప్రతిభధ్రువపత్రాలను అందించారు. శుక్రవారం మ్యూజిక్ స్కూల్లో జరిగిన కార్య క్రమంలో మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకుడు అగస్టిన్ దండంగి నుంచి శృతి ప్రియా ధ్రువపత్రం అందుకున్నారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు



**పాల్వంచ విశాలభారతి:** శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) ఆవరణలో ఉన్నటువంటి శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్ శర్మ గారు, అర్చకులు ఆరుట్ల పనిరాజాచార్యుల వారి ఆధ్వర్యంలో ఘనంగా అభయాంజనేయ స్వామి వారి జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, హోమము నిర్వహించి తరువాత జయంతి వేడుకలకు హాజరైన భక్తులచే తమలపాకులతో పూజలు చేయించారు. ఉదయం 7 గంటల నుండి భక్త బృందం చే హనుమాన్ చాలీసా పఠనం జరిగింది. హాజరైన భక్తులందరికీ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసగిరి భక్త సమాజ మండలి అధ్యక్షులు ఊకే భద్రయ్య గారు, ఉపాధ్యక్షులు చనుమోలు శ్రీనివాసరావు గారు, కోశాధికారి పిట్ట లక్ష్మారెడ్డి గారు, సాంస్కృతిక కార్యక్రమాల కార్యదర్శి బండ్లముడి విజయలక్ష్మి గారు, సేవాదళ్ అధ్యక్షులు కొండ్రు శివ గారు, మహిళా సంఘ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**భక్తి, దేశభక్తి, సేవాభావం పెంపొందించే ఆధ్యాత్మిక కార్యక్రమాలు అవసరం**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్:** హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మునగనూర్ బ్యాంక్ కాలనీ హనుమాన్ దేవాలయం నుండి కోహెడ గుట్ట హనుమాన్ దేవాలయం వరకు నిర్వహించిన హనుమాన్ ఆశీర్వాద యాత్రలో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ యాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక నాయకులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. అనంతరం కోహెడ గుట్ట హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. హనుమాన్ జన్మదినోత్సవం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. యువత ధర్మ పరిరక్షణతో పాటు సేవా భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, భక్తి, దేశభక్తి పెంపొందించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. శ్రీ హనుమాన్ ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అమోఘ్ దేశపతి (సీఈఓ, రిఫ్లెక్షన్ గ్రూప్ ఆఫ్ ఛానెల్స్), హయత్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, నాయకులు ఎర్ర శ్రీకాంత్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజ్‌పై సమగ్ర విచారణ చేపట్టాలి

- విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడవద్దు .. నీట్ పేపర్ లీకేజ్ పై సమగ్ర విచారణ చేపట్టాలి
- కేంద్ర విద్యా శాఖ మంత్రి బాధ్యత వహించాలి.. ఆదివాసీ నేత కంగాల రమణకుమారి



**భద్రాచలం , విశాలభారతి;** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పై సమగ్ర విచారణ చేపట్టాలని దోషులను కఠినంగా శిక్షించాలని మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న నీట్ పరీక్ష పేపర్ లీకేజీ కేంద్ర ప్రభుత్వం తప్పిదమే అని ఆమె ఆరోపించారు. లక్షలాదిమంది విద్యార్థులు ఎన్నో ఆశలు తో కష్టపడి చదువుకొని ఎగ్జామ్ రాస్తుంటే కొందరు స్వార్థంతో కార్పొరేట్ సంస్థలకు అమ్ముడుపోయి పరీక్షా పేపర్ను లీకేజ్ చేశారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి విద్యావ్యవస్థ ప్రధాన భూమిక పోషిస్తుందని అటువంటి విద్యాసంస్థ లో చీడపురుగులు చేరి విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. దేశానికి ఏదో శక్తిని అందించే ఏకైక సాధనం విద్య అని అటువంటి విద్యలో కూడా అవకతవకలు ఉండటం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటే ఇటువంటి సాహసం చేసే పరిస్థితి ఉండదని ఆమె ఉద్ఘాటించారు. ప్రైవేటు విద్యాసంస్థలకు అమ్ముడుపోయి పరీక్ష పేపర్లను ఈ కేజీ చేస్తున్నారని ఇటువంటి చర్య దేశానికి ప్రమాదకరమని ఆమె అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చేసిన తప్పుదాన్ని సరి చేసుకోవాలని విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే విద్యార్థులు చూస్తూ ఊరుకోరని ఆమె హెచ్చరించారు. విద్యా వ్యవస్థను పటిష్ట పరచాలని లీకేజీ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇటువంటి పరీక్షా పత్రాల లీకేజీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. భారత దేశానికి మేదో శక్తిని అందించే విద్య పట్ల నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థులు తిరుగుబాటు తప్పదని ఆమె అన్నారు.

# దశాబ్దాల కల సాకారం..!

- ఇబ్రహీంపట్నంలో అక్షరకోవెలకు శ్రీకారం
- నేడు నూతన డిగ్రీ కళాశాల ఘన ప్రారంభం
- అద్దె గదుల నుంచి అత్యాధునిక విద్యాసౌధం వరకు
- విద్యార్థుల పోరాటానికి ఫలితం
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవ
- పూర్తైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం






**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్:**

ఇన్నాళ్లూ అద్దె భవనాలు, షిఫ్ట్ పద్ధతి తరగతులు, అరకొర సదుపాయాలతో సాగిన ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రస్థానం ఇక కొత్త మలుపు తిరగనుంది. వేలాది మంది గ్రామీణ విద్యార్థుల దశాబ్దాల కల అయిన నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. అత్యాధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఈ విద్యాసౌధాన్ని బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఘనంగా ప్రారంభించనున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే ఈ అక్షరకోవెల వినోభానగర్‌లో ఐదెకరాల విస్తీర్ణంలో నిర్మించబడింది. ప్రశాంతమైన వాతావరణంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఈ కళాశాల భవనం ఇప్పుడు నియోజకవర్గ ప్రజల్లో ఆనందాన్ని నింపుతోంది.

**18 ఏళ్ల నిరీక్షణకు ముగింపు**

2008లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరైంది. అయితే శాశ్వత భవనం లేకపోవడంతో గత 18 ఏళ్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం పూట తరగతులు నిర్వహిస్తూ వచ్చారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎండలో వేచి ఉండటం, సాయంత్రం వరకు తరగతులు సాగడం, రవాణా సౌకర్యాల లేమితో గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. 2017లో రూ.3.25 కోట్లతో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినా పనులు నత్తనడకన సాగాయి. చివరకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవతో పెండింగ్ నిధులు విడుదలై నిర్మాణ పనులు పూర్తయ్యాయి.

**విద్యతోనే వికాసం - ఎమ్మెల్యే మల్ రెడ్డి సంకల్పం**

విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా గమనించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, షిఫ్ట్ పద్ధతిలో జరుగుతున్న తరగతులు, గ్రామీణ విద్యార్థుల ఇబ్బందుల పై ప్రత్యేక దృష్టి సారించారు. ఉన్నతాధికారులతో సమన్వయం చేసి పెండింగ్ నిధులను మంజూరు చేయించడమే కాకుండా, గుత్తేదారులు మరియు అధికారులను అప్రమత్తం చేస్తూ పనులను వేగవంతం చేసి భవన నిర్మాణాన్ని పూర్తిచేశారు. కళాశాలకు కేటాయించిన స్థలం ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేకంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయించడం కూడా ఎమ్మెల్యే ప్రత్యేక చర్యగా నిలిచింది.

**కార్పొరేట్ స్థాయిలో సదుపాయాలు**

ప్రస్తుతం ఈ కళాశాలలో సుమారు 550 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన ఈ విద్యాసౌధంలో — 12 విశాలమైన తరగతి గదులు, 3 డిజిటల్ ల్యాబ్స్, ఎన్‌సీసీ రూం, అధ్యాపకుల హాల్, స్పోర్ట్స్ రూం , విద్యార్థులు, విద్యార్థినులకు ప్రత్యేక మరుగుదొడ్లు, విశాలమైన క్రీడా ప్రాంగణం, ఆకర్షణీయమైన గ్రీన్ ప్లాంటేషన్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేశారు. మొత్తం కళాశాల ప్రాంగణం ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా తీర్చిదిద్దబడింది.

**ఇది భవనం మాత్రమే కాదు...**

**ఆశల వారధి – ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని చెప్పారు. ఇబ్రహీంపట్నం డిగ్రీ కళాశాల భవనం ఇన్నాళ్లు పాలకుల నిర్లక్ష్యానికి గురైందని, ఇప్పుడు దానిని పూర్తిచేసి విద్యార్థులకు అంకితం చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్పొరేట్ విద్య పేరిట లక్షల రూపాయలు ఖర్చు చేయకుండా ప్రభుత్వ కళాశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే జారే

- సత్తుపల్లి -అంకంపాలెం నూతన బస్సు సర్వీస్ ప్రారంభం
- ప్రజా రవాణాకు పెద్ద పీట
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామాల ప్రజలు

**అశ్వారావుపేట, విశాలభారతి:**




గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. ప్రజల దీర్ఘకాలిక అభ్యర్థన మేరకు దమ్మపేట మండలం బాలరాజుగూడెం వద్ద సత్తుపల్లి డిపో నుంచి నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రవాణా వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ నూతన బస్సు సర్వీస్ సత్తుపల్లి నుంచి ప్రారంభమై బాలరాజుగూడెం, దిబ్బగూడెం, జగ్గారం, బూరుగుంపు, తాటిమల్లప్పగుంపు, చిన్నవారిగూడెం, కొడిసేలాగూడెం, అంకంపాలెం వరకు ప్రయాణించి తిరుగు ప్రయాణంలో కూడా ఆయా గ్రామాల మీదుగా సత్తుపల్లికి చేరుకుంటుందని వివరించారు. ఈ బస్సు సౌకర్యం ద్వారా ఇప్పటివరకు రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాల ప్రజలకు పెద్ద ఊరట లభించనుందని పేర్కొన్నారు.ప్రత్యేకంగా విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, ఉద్యోగులు కార్యాలయాలకు చేరుకునేందుకు, రైతులు వ్యవసాయ అవసరాల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లేందుకు ఈ బస్సు సేవలు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మహిళలు, వృద్ధులు, రోజువారీ కూలీలు సైతం తక్కువ ఖర్చుతో సౌకర్యవంతమైన ప్రయాణం చేయగలరని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు కొత్త బస్సు సర్వీస్ కోసం ఎదురుచూస్తుండగా, ఇప్పుడు ఆ కోరిక నెరవేరడంతో గ్రామాల్లో ఆనంద వాతావరణం నెలకొంది. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే జారే కు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. బస్సు ప్రారంభ కార్యక్రమానికి గ్రామస్థులు భారీ సంఖ్యలో హాజరై స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే తో పాటు ఆర్టీసీ,ఖమ్మం డిప్యూటీ రీజినల్ మేనేజర్ వి. మల్లయ్య, సత్తుపల్లి డిపో మేనేజర్ లక్ష్మినారాయణ,బాలరాజుగూడెం సర్పంచ్ కుర్సం లక్ష్మి, ఉప సర్పంచ్ కిసరి ప్రమీల, మాజీ సర్పంచ్ కుర్సం శ్రీనివాసు, సెక్రటరీ వెంకటేశ్వరావు, వార్డ్ సభ్యులు సోయం శేషగిరి, రవి, రమేష్, జ్యోతి, రజిత, నరసింహారావు, నాగబాబు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు ఆర్టీసీ సిబ్బంది సిబ్బంది గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మందలపల్లిలో రైతు ముఖాముఖి



- ఆయిల్ పామ్ సాగులో ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి
- సాగు ఖర్చులు తగ్గించుకోవాలని రైతులకు సూచనలు
- పంట మార్పిడి విధానాలతో అధిక ఆదాయం సాధించాలని పిలుపు
- ఆయిల్ పామ్ తోటలో క్షేత్ర స్థాయి పరిశీలన, నివారణ సూచనలు




**అశ్వారావుపేట, విశాలభారతి:**

మండల సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ ఆధ్వర్యంలో మందలపల్లిలో "రైతు ముఖాముఖి – శాస్త్రవేత్తల" శిక్షణ కార్యక్రమాన్ని వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ప్రోగ్రాం ఇన్‌చార్జి శాస్త్రవేత్తలు డా. బి. జాంబుమ్మ, డా. ఆర్. శ్రీనివాస రావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి డా. ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలని, సాగు ఖర్చులను తగ్గించుకోవాలని, భూసారాన్ని పెంచుకోవాలని, అవసరం మేరకే రసాయనాలను వాడాలని, సేంద్రియ వ్యవసాయం చేపట్టాలని సూచించారు. అలాగే నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ నీటి ఆదా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదే విధంగా పంట మార్పిడి పద్ధతులను అమలు చేసి అధిక ఆదాయం పొందాలని, మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాలను మాత్రమే సాగు చేయాలని రైతులకు సూచించారు. డా. బి. జాంబుమ్మ మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు యాంత్రీకరణ వైపు అడుగులు వేయాలని, ఆయిల్ పామ్ సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి మంచి దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం. గోపి, సర్పంచ్ జి. శ్రీనివాసరావు, టీచర్ రాఘవ రావు, కృషివాస్ ప్రతినిధులు అరవింద్, హర్షదీప్, జీపీఓ టి. శ్రీలక్ష్మి, వ్యవసాయ విస్తరణాధికారి టి. అనుబాబు పాల్గొన్నారు. రైతులు పెట్టుబడి ఖర్చులను తగ్గించుకొని లాభసాటి వ్యవసాయం చేయాలని వారు సూచించారు. కార్యక్రమం అనంతరం చ. శ్రీనివాసకు చెందిన 3.48 ఎకరాల ఆయిల్ పామ్ తోటను శాస్త్రవేత్తలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పోషక నిర్వహణతో పాటు తెగుళ్ల నివారణపై రైతులకు సూచనలు అందించారు.

# మియాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

- ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఉరివేసుకుని బలవన్మరణం
- వ్యక్తిగత కారణాలేనా? దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**మృతురాలు మాధురి (ఫైల్ ఫోటో)**

**మియాపూర్, విశాల భారతి:** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదీనగూడ మైత్రీనగర్ ఫేజ్ 2లో విషాదం చోటుచేసుకుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఆరిపాక మాధురి (35) ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.వివరాల్లోకి వెళితే...విజయనగరం జిల్లా వేపాడ మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన మాధురికి 12 ఏళ్ల క్రితం సత్యనారాయణతో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. కుటుంబ విభేదాల కారణంగా ఆరు నెలల క్రితమే భర్త నుంచి విడాకులు తీసుకున్నట్లు సమాచారం. మాధురి మైత్రీనగర్ ఫేజ్ 2లో నివాసం ఉంటోంది. నాలుగు రోజుల క్రితం మాధురి తల్లిదండ్రులు మనవడిని తీసుకుని స్వగ్రామానికి వెళ్లారు. దీంతో ఇంట్లో ఒంటరిగా ఉంటున్న మాధురి బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. చాలా సేపటి నుంచి ఇంట్లో నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు లోపలికి వెళ్లి చూడగా మాధురి విగతజీవిగా కనిపించింది.స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న మియాపూర్ పోలీసులు మృతదేహాన్ని కిందకు దించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, ఒంటరితనం, వ్యక్తిగత కారణాలతోనే ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తేలుతాయని మియాపూర్ సీఐ శివ ప్రసాద్ తెలిపారు.

# నీటి సంపులో పడి బాలిక దుర్మరణం

- మియాపూర్ గోకుల్ ప్లాట్స్‌లో విషాదం
- మృతిపై అనుమానాలు వ్యక్తం చేసిన తల్లిదండ్రులు



**మృతి చెందిన బాలిక సారా (ఫైల్ ఫోటో)**

**మియాపూర్ విశాలభారతి:** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి గోకుల్ ప్లాట్స్‌లోని శ్రీ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో విషాదం చోటుచేసుకుంది. వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న చరణ్ కుమార్తె సారా (13) నీటి సంపులో పడి దుర్మరణం చెందింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం మద్దిరాల తండాకు చెందిన చరణ్, రేణుక దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. జీవనోపాధి కోసం నగరానికి వచ్చిన చరణ్ దంపతులు గత పదేళ్లుగా మియాపూర్ గోకుల్ ప్లాట్స్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. 8 రోజుల క్రితమే చరణ్ శ్రీ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా చేరాడు.సోమవారం రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో నీటి సంపు మూత తెరిచి ఉండడాన్ని గమనించని సారా ప్రమాదవశాత్తూ అందులో పడిపోయింది. చాలా సేపటి నుంచి కుమార్తె కనిపించకపోవడంతో ఆందోళన చెందిన చరణ్ దంపతులు అపార్ట్‌మెంట్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించారు. అనుమానం వచ్చి నీటి సంపులో చూడగా సారా విగతజీవిగా కనిపించింది.వెంటనే బాలికను బయటకు తీసి నిజాంపేట్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే బాలిక మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుమార్తె మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. బాలిక మృతిపై అనుమానాలు ఉన్నాయని తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు.ఆసుపత్రి యాజమాన్యం ఇచ్చిన సమాచారం మేరకు మియాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు మియాపూర్ సీఐ తెలిపారు. సంపు మూత తెరిచి ఉంచడం వల్లే ఈ ప్రమాదం జరిగిందా లేక మరేమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

# నీట్ పేపర్ లీకుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం

- 22 లక్షల మంది విద్యార్థులకు బిజెపి సమాధానం చెప్పాలి
- సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి



**భద్రాచలం, విశాలభారతి:** రాజస్థాన్ రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ పేరుతో అధికారంలో ఉన్న బిజెపి నీట్ పరీక్ష పేపర్ ను లీక్ చేసి 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటాలు ఆడుతున్నారని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి విమర్శించారు. ఈనెల మూడో తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్ష 22 లక్షల మంది విద్యార్థులు రాసారని అన్నారు. కేంద్రంలో రాజస్థాన్లో అధికారులు ఉన్న బిజెపి ఎన్డీఏ సర్కార్ నీట్ పేపర్లను లీక్ చేసి ఇప్పుడు అర్ధాంతంగా పరిష రద్దు చేయడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. కేంద్రంలోబిజెపి అధికారం చేపట్టిన నాటినుండి అనేక రకాల 89 పరీక్ష పత్రాలు లీకైనవని నర్సారెడ్డి గుర్తు చేశారు. ప్రధానంగా బిజెపి పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్ గుజరాత్ ఉత్తరప్రదేశ్ లోని అత్యధికంగా జాతీయ పరీక్ష పత్రాలు లీక్ అవుతున్నాయని అన్నారు. బిజెపి చేస్తున్న లీక్ రాజకీయాలతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాల తరబడి కష్టపడి చదివి పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఇప్పుడు మోడీ ఏం సమాధానం చెబుతారని నర్సారెడ్డి ప్రశ్నించారు. నీట్ పరీక్షకు అత్యధికంగా పేద మధ్యతరగతి విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆశతో హాజరై తమ భవిష్యత్తుపై కలలు గంటన్న సమయంలో పేపర్ లీక్ పేరుతో రద్దు చేయడం దుర్మార్గమని అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటలాడుతున్న బిజెపికి విద్యార్థులు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. పేపర్ లీకేజీ బిజెపి పాలిత రాష్ట్రంలోనే జరిగినప్పటికీ కేంద్రం కను చందంలోనే పనిచేసే సిబిఐ విచారణతో ఏ నిజాలు బయటకు వస్తాయని నర్సారెడ్డి ప్రశ్నించారు. సిపిఐ విచారణ ఇది కేవలం కంటి తుడుపు చర్య తప్ప నిజమైన బాధ్యులను శిక్షించే ఉద్దేశం బిజెపి సర్కార్కు లేదని నరసారెడ్డి అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ పెద్దలు నీట్ పరీక్ష పత్రాల లీకేజీ పై చర్యలు చేపట్టకపోతే సిపిఐఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ చర్యలతో విద్యార్థిని విద్యార్థులు మనోవేదనకు గురి కావద్దని పట్టుదలతో మరోసారి పరీక్షకు హాజరై సత్తా చాటాలని నర్సారెడ్డి నీట్ విద్యార్థులను కోరారు.



# త్రిష కోసం స్పెషల్ షో

ఇప్పుడు తమిళనాట ఎక్కడ చూసినా అగ్ర కథానాయిక త్రిష పేరే వినిపిస్తున్నది. ఇటీవల ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారోత్సవ వేడుకలో ఈ భామ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విషయం తెలిసిందే. దీంతో వీరిద్దరి అనుబంధం గురించి మరింత జోరుగా చర్చలు మొదలయ్యాయి. ఇకముందు తమిళ రాజకీయాల్లో త్రిష తెర వెనుక కీలక భూమిక పోషించనుందనే ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో సూర్యతో కలిసి త్రిష నటించిన 'కరుప్పు' (తెలుగులో 'వీరభద్రుడు') చిత్రానికి తమిళనాడులో ప్రత్యేక షోకు అనుమతి ఇవ్వడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సినిమాకుగాను ఐదు ఆటలకు అనుమతినిస్తూ తమిళనాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తమిళనాడులో గత కొన్నేళ్లుగా ప్రత్యేక షోలకు ప్రభుత్వం రద్దు చేసింది. సీఎంగా విజయ్ బాధ్యతలు చేపట్టిన రెండో రోజే 'కరుప్పు' సినిమా స్పెషల్‌షోకు అనుమతి రావడం చెన్నై ఫిల్మ్ సర్కిల్స్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. తన చిరకాల మిత్రురాలు త్రిష కోసం సీఎం విజయ్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని అంటున్నారు. ఆర్‌జే బాలా జీ దర్శకత్వం వహించిన 'కరుప్పు' చిత్రం ఈ నెల 14న తమిళ, తెలుగు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఆడబిడ్డ ముఖంలో సొంతింటి సంతోషం

- ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తాం
- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



**భద్రాద్రిప్రతినిధి :విశాలభారతి:** భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలం పెనగడప ములుగుగూడెంలో ముద్దంగుల సరోజ గురుమూర్తి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి పట్టు వస్త్రాలు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో త్వరలోనే అర్హులైన పేదలకు మరో విడత ఇందిరమ్మ ఇళ్ళు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెనగడప ఉపసర్పంచ్ పఠాన్ గోరేబాబు, రాంపురం సర్పంచ్ భర్త బాలు నాయక్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండీ కరీంపాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకిరెడ్డి వెంకన్న, అచ్చా నాగరాజు, హరిసింగ్, పేపర్ల దుర్గా, ముద్దంగుల శ్రీను, నజీర్,కృష్ణ, శివ వెంకటదుర్గా బంధుమిత్రులు పాల్గొన్నారు

## ఐద్వా ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

- బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్
- ప్లకార్డులతో ఐద్వా నాయకుల నిరసన
- పోక్సో చట్టం కింద వెంటనే అరెస్ట్ చేయాలన్న డిమాండ్
- హనీ ట్రాప్ కేసు ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి




**సత్తుపల్లి, విశాలభారతి:** బండి సాయి భగీరథను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద ఐద్వా ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, అధ్యక్షురాలు చెరకు రత్నకుమారి మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ మైనర్ బాలికపై అత్యాచారం చేయడమే కాకుండా బాధిత కుటుంబంపై హనీ ట్రాప్ రివర్స్ కేసు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ పలుకుబడితో కేసును పక్కదారి పట్టించే ప్రమాదం ఉందని, అందువల్ల ఈ కేసుపై హోంశాఖ, డీజీపీ, మహిళా కమిషన్ కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు అయిన బండి సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. అదేవిధంగా బాలికపై మోపిన హనీ ట్రాప్ కేసును ఎత్తివేయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, బాధితురాలు మరియు ఆమె కుటుంబానికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. నాగమణి, ఎన్. మౌనిక, వై. సత్యవతి, ఎస్కే సురభి రాధ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు దరఖాస్తుల స్వీకరణ




**పాల్వంచ విశాలభారతి:** లక్ష్మీదేవిపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వ న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) ఆర్థిక సహకారంతో నిర్వహించబడుతున్న పరిశోధన ప్రాజెక్టుకు రీసెర్చ్ అసోసియేట్, రీసెర్చ్ అసిస్టెంట్ మరియు ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. పద్మ మరియు ప్రాజెక్ట్ ప్రధాన పరిశోధకురాలు డా. టి. అరుణ కుమారి తెలిపారు. "గిరిజన విద్యార్థుల్లో హిందీ భాషా అభ్యాసంలో సవాళ్లు మరియు పరిష్కారాలు : బహుభాషా మరియు సామాజికసాంస్కృతిక విశ్లేషణ" అనే అంశంపై ఈ పరిశోధన ప్రాజెక్టు చేపట్టబడుతున్నట్లు వారు పేర్కొన్నారు. రీసెర్చ్ అసోసియేట్ పోస్టుకు నెలకు రూ.47,000 వేతనం, మూడు నెలల కాలపరిమితి ఉండగా, రీసెర్చ్ అసిస్టెంట్ పోస్టుకు నెలకు రూ.37,000 వేతనం, రెండు నెలల కాల పరిమితి ఉంటుందని తెలిపారు. అలాగే ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ పోస్టుకు నెలకు రూ.20,000 వేతనం, నాలుగు నెలల కాలపరిమితి ఉంటుందని వెల్లడించారు. సామాజిక శాస్త్ర విభాగంలో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రీసెర్చ్ అసోసియేట్ మరియు రీసెర్చ్ అసిస్టెంట్ పోస్టులకు నెట్ /ఎం.ఫిల్ /పీహెచ్‌డీ అర్హతలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, విద్యార్హతలు మరియు అనుభవ పత్రాలతో కూడిన దరఖాస్తులను ఈ నెల 25వ తేదీ లోపు సమర్పించాలని సూచించారు. షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాల్వంచలో నిర్వహించబడతాయని తెలిపారు.

## నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లపై మర్రి ఫిర్యాదు

**ఒడ్డెర కులస్తులకు నోటీసులపై ఆగ్రహం**

**మేడ్చల్, విశాలభారతి:** మల్కాజిగిరి నియోజకవర్గంలోని అల్వాల్ మండలంలోని నిషేధిత జాబితాలో ఉన్న 582, 583, 22ఏ, సర్వే నంబర్ల భూములను అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అంశాలపై హిమయత్‌నగర్‌లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిర్వహించిన సమావేశంలో ఫిర్యాదు చేశారు. ఇవే భూముల్లో 30 నుంచి 40 సంవత్సరాలుగా నివసిస్తున్న ఒడ్డెర కులస్తులకు మాత్రం నోటీసులు జారీ చేయడం ఏమిటని ఎమ్మెల్యే మర్రి ప్రశ్నించారు.తెలంగాణ వార్తలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సంబంధిత సబ్‌రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేయాలని, ఇటీవల జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని స్టాంప్స్‌అండ్ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూదాన్ భూమి సర్వే నంబర్ 537లో ప్రైవేట్ వ్యక్తులు ఇసుక దందా, బస్సుల పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారని ఆరోపించారు. అల్వాల్ ఫైర్ స్టేషన్ నిర్మాణానికి అనుమతులు ఉన్న కొంత మంది అ భూదాన్ భూమిని కబ్జా చేసేందుకు కోర్టులో స్టే తీసుకువచ్చి ఇంటి నిర్మాణాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కౌకుర్ ప్రాంతంలోని రాజీవ్ గృహకల్ప నివాస సముదాయంలో అనర్హులు నివసిస్తే విచారణ జరిపి అర్హులకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాజీవ్ గృహకల్ప నివాసంలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. నేరేడ్‌మెట్, సీబీఎన్ కాలనీలో కౌకుర్ ప్రాంతంలో వాంబే గృహల శిథిలావస్థలో ఉన్నాయని వాటి మరమ్మతులు చేయాలన్నారు. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో నిర్మాణంలో అసంపూర్తిగా ఉన్న 6,339 డబుల్‌బెడ్రూం ఇండ్లను మ్యాపింగ్ చేసి అల్వాల్, మల్కాజిగిరి ప్రాంతవాసులకు అందించాలని మర్రి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు.




Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.